




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 11 | సంచిక 30 | కర్నూలు | శనివారం మార్చి 07 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

**సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు**
**అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**
**25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం**
**3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం**
**పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం**
**స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్**
**లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా**
**అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు**

అమరావతి,మార్చి6(శ్రీచక్ర) : రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. పల్లెల్లో రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బ్జడెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉపముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు.

# జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం

**వైసిపి వల్ల 30 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రం**
**ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్**
**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ. 3.32లక్షల కోట్ల బడ్జెట్**
**పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**
**వైసిపి విద్యుత్ కొనుగోళ్ళతో రూ.12,250కోట్ల నష్టం**
**విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్లు నష్టం**
**రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగం**
**రాష్ట్రాన్ని నిలబెట్టాలనే కూటమి కోసం పాటుపడ్డా**
**ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



అమరావతి,మార్చి6(శ్రీచక్ర) జగన్ హయాంలో ఆర్థిక విధ్వసం చేసి, ఏపీని గందరగోళంలోకి నెట్టివేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ 30ఏళ్లు వెనక్కు వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు. మంత్రి పయ్యావుల కేశవ్ అసెబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 3.32లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సామాజిక భద్రత పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇలాంటి పరిస్థితిని తట్టుకోవటం, పథకాలు ఇవ్వటానికి సీఎం చంద్రబాబుకు ఎంతో ధైర్యం ఉండాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా 'నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదని... భావితరాల కోసం' అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తులను పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. బడ్జెట్‌లో చంద్రబాబు దూరదృష్టి, దక్షత, దార్శనికత అడుగడుగునా ఉందని కొనియాడారు. వైసీపీ హయాంలో చేపట్టిన విద్యుత్ కొనుగోళ్ల కారణంగా డిస్కంలకు రూ.12,250కోట్ల నష్టం వచ్చిందని చెప్పుకొచ్చారు. కరెంట్ సరఫరాలో కూడా ఇబ్బందులు వచ్చాయని వివరించారు. రూ.1.29 లక్షల కోట్లు విద్యుత్ సంస్థలు నష్టపోయాయని.. ఆ భారాన్ని ప్రజలపై మోపారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్రూఅప్ చార్జీలు రద్దు చేసి ట్రూడౌన్ పేరిట ఛార్జీలు తగ్గించామని ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వం రూ.9లక్షల కోట్ల మేర అప్పులు తమపై ఉంచి వెళ్లిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రూ.35వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని.. అందులో రూ.25వేల కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా రూ.7వేల కోట్లకు పైగా జత చేశామని వెల్లడించారు. గతంలో వైసీపీ రాష్ట్ర వాటా ఇవ్వకపోవటం వల్ల రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగమయ్యాయని చెప్పుకొచ్చారు. వైసీపీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వంలో ప్రారంభించామని తెలిపారు. జలజీవన్ మిషన్‌కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీకి 11మంది సభ్యులున్నా 11వందల మంది ఉన్నట్లుగా మాట్లాడుతారని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలు కూడా ప్రజలు నిజాలని బలంగా నమ్మే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఇతరుల స్వేచ్ఛను, హక్కులను హరించటం తమ హక్కని వైసీపీ భావిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి అసభ్య పదజాలంతో మాట్లాడే వారిని కట్టడి చేయాలని కోరారు. దోపిడి చేసే దొంగ పోలీసులను చూసి.. దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ అండ్ కో తీరు ఉందని సెటైర్లు గుప్పించారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు.కల్తీ వాళ్లే చేస్తారని... నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై మోపుతారని పవన్ కల్యాణ్ ఆగ్రహించారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలవాలన్నా.. అన్ని కులాల వాళ్ల ఓట్లు వేయాల్సిందేనని తెలిపారు. ఈ మధ్య కొందరు ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని ఫైర్ అయ్యారు. ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటే రాష్ట్రం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం దాటకపోతే ఏపీ విచ్ఛిన్నమవుతుందని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా మనమే చెప్పాలని అన్నారు. లేకపోతే ఎంత బ్జడెట్ పెట్టినా ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. పోలవరం, అమరావతిని వైసీపీ పక్కన పెట్టిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి నేతలందరం ఐక్యంగా ముందుకెళ్దామని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కూటమి చాలా బలంగా ఉండాలనేది తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. ఏపీ అభివృద్ధి కోసమే 2014లో అలయన్స్ కోసం కష్టపడ్డానని తెలిపారు.

# ఎపి శాసనసభ నిరవధిక వాయిదా

**15 రోజులు సమావేశాలు జరిగాయి**
**వివరాలు వెల్లడించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



అమరావతి,మార్చి6 (శ్రీచక్ర) : ఏపీ శాసనసభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు జరిగేందుకు సహకరించిన అందరికీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు. 16వ శాసనసభ ఐదో సమావేశాలు 15 రోజుల పాటు జరిగాయన్నారు. 72 గంటల 14 నిమిషాల జరిగాయని స్పీకర్ తెలిపారు. మొత్తం 122 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారని... 80 ప్రశ్నలకు సభాసమక్షంలో ఉంచారని చెప్పారు. ఈసారి సమావేశాల్లో 18 బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఒక లఘు చర్చ, 344వ నియమం కింద చర్చించిన అంశాలు ఒకటి అని వివరించారు. శాసనసభలో టీడీపీ- 135, జనసేన-21, వైసీపీ-11, బీజేపీ-8 మంది సభ్యులున్నారని స్పీకర్ తెలిపారు. ఈరోజు సాయంత్రం సభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా రావాలని స్పీకర్ కోరారు. క్రీడాపోటీల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. 166 పాఠశాలల నుంచి 6,693 విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారని. సంఖ్యలో విద్యార్థులు ఎప్పుడూ రాలేదని స్పీకర్ అన్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు.

# పల్లె పండగలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

**మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

అమరావతి,మార్చి6(శ్రీచక్ర) ఉపాధి హామీ పథకం కింద పల్లెపండుగ రూపంలో గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రశ్నకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్ కళ్యాణ్‌కు బదులు మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. బడ్జెట్‌లో రూ.4350కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. 2022 నుంచి ఇప్పటి వరకూ చేపట్టిన పనులకు సాస్కి కింద రూ.1342కోట్లు వచ్చాయని మంత్రి వివరించారు. పల్లెపండుగ 1 కింద 4 వేల కిలోమీటర్ల మేర వివిధ రోడ్లు వేశామన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు1 594 కిలోమీటర్ల రహదారులు వేసినట్లు చెప్పారు.శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో పల్లెపండుగ 2.0 అమలుపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రశ్న అడిగారు. పల్లెపండుగ కార్యక్రమంలో వేలాది కిలోమీటర్లు రోడ్లు వేశారని.. దీనివల్ల ఎమ్మెల్యేలంతా గౌరవంగా గ్రామాల్లోకి వెళ్లగలుగుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ నిబంధనలను కేంద్రం మార్చిందని.. దీంతో రాష్ట్ర వాటా 10శాతం నుంచి 40శాతానికి పెరిగిందని చెప్పారు. ఆ మేరకు బ్జడెట్‌లో రాష్ట్ర కేటాయింపులు పెంచాలని ఎమ్మెల్యే కోరారు. వైసీపీ హయాంలో జలజీవన్ మిషన్ పథకం సద్వినియోగం చేయలేదని.. చొరవతో కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు.

# కూటమిది ఫ్యామిలీ బడ్జెట్

**అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చే యత్నం**
**ఉచిత సిలిండర్లతో మహిళలపై భారం తగ్గించాం**
**ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం**
**సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేశాం**
**మండలిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్**

అమరావతి, మార్చి 6 (శ్రీచక్ర) కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. 'ఫ్యామిలీ బడ్జెట్' అని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బడ్జెట్‌పై చర్చలో ఇతర విషయాలు రావడం బాధాకరమన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. ద్రవ్యవినిమయ బిల్లుపై మాట్లాడారు. మహిళలకు ఉచిత సిలిండర్లు ఇచ్చి ఆర్థిక భారం తగ్గించామని అన్నారు. మహిళల సమస్యలు తెలుసు కాబట్టే.. ఉచిత బస్సు సదుపాయం కల్పించామన్నారు. సామాన్యుడికి మేలు చేసేందుకే అన్న క్యాంటీన్లు పెట్టినట్లు వివరించారు. ప్రజా ప్రతినిధులుగా మనం ఏం చేశామన్నదే కీలకం. మనం చేసిన పనులు మాత్రమే చరిత్రలో ఉంటాయి.



గత వైకాపా ప్రభుత్వం 153 లక్షల టన్నుల చెత్తను వదిలిపెట్టి వెళ్లింది. ప్రస్తుతం ఆ చెత్తను కూడా తొలగించాల్సి వస్తోంది.బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇచ్చాం. అప్పులు చేయడం తప్పు అని నేనెప్పుడూ చెప్పలేదు.

# టీమిండియా అద్భుత ప్రదర్శన

**ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు**

అమరావతి,మార్చి6 టీ20 ప్రపంచకప్ సెమీ ఫైనల్లో గెలు పొంది తుది పోరుకు అర్హత సాధించి న భారత జట్టుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఇంగ్లండ్‌పై టీమ్ఇండియా అద్భుత విజయం సాధించిందని 'ఎక్స్' వేదికగా కొనియాడారు. న్యూజిలాండ్‌తో ఈ నెల 8న జరిగే ఫైనల్ మ్యాచ్‌లో కూడా ఇదే జోరు కొనసాగించి మరోసారి ప్రపంచ కప్‌ను ముద్దాడాలని ఆయన ఆకాంక్షించారు.'ఎంతో అద్భుతమైన మ్యాచ్! ఇంగ్లండ్‌పై అద్భుతమైన విజయం సాధించి ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరిన టీమ్ఇండియాకు అభినందనలు. సంజూ శామ్సన్, శివమ్ దూబెల మెరుపు ఇన్నింగ్స్, జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యాల చక్కటి బౌలింగ్, అక్షర్ పటేల్ చురుకైన ఫీల్డింగ్‌తో మంచి ప్రదర్శన చేశారు. ఉత్కంఠ పోరులో సమష్టి పోరాటంతో భారత జట్టు గొప్ప విజయం సాధించి తుదిపోరుకు చేరింది. ఫైనల్లోనూ ఇదే ఆటతీరును ప్రదర్శించాలని కోరుతున్నా' అని చంద్రబాబు అన్నారు. టీమ్ఇండియా సమష్టి ప్రదర్శనను 'సెమీస్‌లో భారత్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. సంజూ శామ్సన్, శివం దూబె చక్కటి ఆటతీరుతో సెమీఫైనల్లో ఇంగ్లండ్‌పై చిరస్మరణీయ విజయం సాధించాం.

# సంపాదకీయం

## యుద్ధం కూడా ఎన్నికల అస్త్రమే

ఇరాన్ అణు కార్యకలాపాలు ఆపడం లేదని అమెరికా మిడిల్ ఈస్ట్‌లో అగ్ని పుట్టించింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులు చేస్తోంది. తొలిరోజు దాడిలోనే సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణించాడు. దీంతో ఇరాన్ కూడా ప్రతిదాడులు తీవ్రతరం చేసింది. అమెరికాకు అండగా నిలిచిన సున్నీ జనాభా అధికంగా ఉండే గల్ఫ్ దేశాలపై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయాన్ని అటాక్ చేసింది. ఇక సౌదీ అరేబియాలోని ఆరామ్‌కో రిఫైనరీపై దాడిచేసింది. దీంతో ఆయిల్ ఉత్పత్తి, శుద్ధి నిలిచిపోయాయి. మరోవైపు ఆర్మూజ్ జలసంధి మూసివేసింది. ఈ క్రమంలో కేంద్రం గల్ఫ్ దేశాల్లోని భారతీయలను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చాలా మందిని స్వదేశానికి రప్పించింది. యుద్ధం నేపథ్యంలో దేశంలో ఆయిల్ సంక్షోభం తలెత్తకుండా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ తరుణంలో దేశంలోని విపక్ష పార్టీలు లౌకికవాదం ముసుగులో మోదీ టార్గెట్‌గా కేంద్రంపై విమర్శలు చేస్తున్నాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా చంపేసిందని దీనిని ప్రధాని మోదీ ఖండించాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ డిమాండ్ చేశారు. ఒక దేశా అధినేతను చంపితే మోదీ అమెరికాకు లొంగిపోయి మౌనం పాటిస్తున్నాడని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇజ్రాయెల్, అమెరికా యుద్ధాన్ని ఖండించాలని డిమాండ్ చేశారు. ఖమేనీ హత్య తర్వాత ప్రపంచ వ్యాప్తంగా షియాలు నిరసన తెలిపారు. భారత దేశంలోని జమ్మూ కశ్మీర్‌లో, మిగతా కొన్ని ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు తీశారు. జమ్మూ కశ్మీర్‌లో ర్యాలీ ఉద్రికతతకు దారితీసింది. అయితే విపక్షాలు ఈ ర్యాలీలకు మద్దతు తెలిపాయి. అయితే ఇదంతా ఎందుకుం అంటే తమ ఓటు బ్యాంకు అయిన ముస్లింల కోసమే. ఇరాన్ యుద్ధం సాకుతో ముస్లింలకు అండగా ఉండడంతోపాటు మోదీని టార్గెట్ చేయడం ద్వారా తమ ఓటు బ్యాంకు బలపడుతుందని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తోపాటు వామపక్షాలు, ఇతర ప్రాంతీయ విపక్ష పార్టీలు భావిస్తున్నాయి. అయితే విపక్షాలు గమనించాల్సింది ఏమిటంటే.. ఈ యుద్ధం మొదట ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య మొదలైంది. కానీ, తర్వాత ఇరాన్ సున్నీలను టార్గెట్ చేస్తూ గల్ఫ్ దేశాలపై దాడులు చేయడంతో ఇప్పుడు సున్నీలు, షియాల మధ్య యుద్ధంగా మారింది. మన దేశంలో ముస్లిం జనాభాలో 85 శాతం సున్నీలే. షియాలతోపాటు మిగతా చిన్నచిన్నచిన్న ఇస్లామిక్ మతాలు కలిపి 15 శాతం ఉన్నాయి. షియాలకు మద్దతు తెలుపుతున్న దేశంలోని విపక్ష పార్టీలు. 85 శాతం ఉన్న సున్నీలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నామన్న విషయాన్ని విస్మరిస్తున్నాయి. దేశంలోని కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అస్సాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. బెంగాల్, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో ముస్లిం జనాభా ఎక్కువ. ఇందులోనూ సున్నీలే 90 శాతం విపక్షాలు షియాలకు మద్దతుగా నిలవడం ద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నీల ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మోదీ వ్యతిరేక ముస్లింలు మాత్రమే విపక్షాలకు మద్దతు తెలుపుతారని, షియా వ్యతిరేక సున్నీలు మద్దతు ఇచ్చే అవకాశం ఉండదని పేర్కొంటున్నారు. ఇరాన్ అణు కార్యక్రమాలు నిర్వహిస్తోందని, శాంతియుతంగా చర్చలు జరిపినా మారడం లేదని అగ్రరాజ్యం అమెరికా యుద్ధం ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తోంది. తొలి రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని చంపేసింది. దీంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌లు, రాయబార కార్యాలయాలు, ఆర్థిక మూలాలు లక్ష్యంగా వైమానిక దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పైనా యుద్ధం కొనసాగిస్తోంది. ఒమాన్ మినహా ఏడు ముస్లిం దేశాలు అమెరికా అనుకూలంగా ఉండటంతో యుద్ధం సుదీర్ఘంగా సాగే అవకాశం కనిపిస్తోంది. 'ఖమేనీ హత్య పరిణామాలు తీవ్రంగా ఉంటాయి, శత్రువులు ఏడ్వాల్సిందే' అని ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్? 4' పేరుతో పశ్చిమాసియాలో 27 అమెరికా స్థావరాలపై, యూఏఈలో జబెల్ అలీ పోర్టు, అబుదాబి విమానాశ్రయం, బుర్జ్ ఖలీఫాపై క్షిపణులు ప్రయోగించారు. బహ్రెయిన్, కువైట్‌లో సైరన్లు మోగిపోయాయి. ఇదిలా ఉంటే ఈ యుద్ధం నుంచి భారత్ కూడా చాలా విషయాలు తెలుసుకోవాలి. అందులో ముఖ్యమైనవి ఐదు. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ నుంచి సౌదీ, యూఏఈ, ఖతార్ వరకు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఈ యుద్ధంలో పూర్తిగా విఫలమయ్యాయి. చైనా నుంచి తెచ్చుకున్న ఇరాన్ సిస్టమ్ కూడా డ్రోన్‌లు, క్షిపణులను అడ్డుకోలేదు, హెచ్చరికలు ఇవ్వలేదు. దుబాయ్, షార్జా, బహ్రెయిన్‌లో అమెరికా బేస్‌లు ఒకేసారి దాడి ఎదుర్కొన్నాయి. భారత్‌తోపాటు ప్రపంచ దేశాలు ఈ సాంకేతికతలపై పునరాలోచన చేయాలి. ఇరాన్ ప్రజల మద్దతు, మిసైల్ స్టాక్ ఉన్నంతవరకు ఇరాన్ పోరాటం కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. పరాజయం అంగీకరించే సూచనలు కనిపించడం లేదు. సుదీర్ఘ యుద్ధంతో అమెరికా, ఇరాన్‌తోపాటు అమెరికా మద్దతు ఇస్తున్న ముస్లిం దేశాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇరాన్ 'యుద్ధం మీరు మొదలుపెట్టారు, మేం ముగింపు పలుకుతాం' అని హెచ్చరిస్తోంది. ఇక ఈ యుద్ధంలో న్యూక్లియర్ శక్తి ఉన్న పాకిస్తాన్ ఆటలో అరటిపండుగా మారింది. సౌదీతో డిఫెన్స్ అగ్రిమెంట్ చేసుకుంది. యూఏఈతో కూడా రక్షణ . ఏ పక్షాన అని తెలియకుండా మౌనంగా ఉంది. మరోవైపు ఎవరూ పాకిస్తాన్‌ను సాయం అంగడం లేదు. కనీసం పట్టించుకోవడం లేదు. రంజాన్ మాసంలో జరిగిన యుద్ధం షియాలను ఇరాన్ పక్షాన, సున్నీలను (సౌదీ, యూఏఈ తదితరులు) అమెరికా?ఇజ్రాయెల్ వైపు నడిపింది.

## ప్రభుత్వ వసతి గృహాల్లో, పాఠశాలలో నీటి నమూనాలను సేకరించి పరీక్షించాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి





కర్నూలు, మార్చి 06 (శ్రీచక్ర): విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వ వసతి గృహాల్లో, పాఠశాలలో నీటి నమూనాలను 15 రోజులకు ఒక్కసారి సేకరించి పరీక్షించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లా స్థాయి జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో, పాఠశాలలో విద్యార్థులకు ఎవ్వరికైనా జ్వరాలు లాంటి లక్షణాలు కన్పిస్తే వెంటనే విద్యార్థులను నేరుగా ఇంటికి పంపించకుండా, మొదట ఆసుపత్రిలో చేర్పించి పరీక్షలు చేయించాలన్నారు. దాని తర్వాత డాక్టర్‌ని సంప్రదించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు యాప్‌లో కేసుల వివరాలను దాచకూడదని, ఎన్ని కేసులు ఉంటే అన్నింటినీ నమోదు చేయాలన్నారు. అప్పుడే పరిస్థితి తీవ్రత అర్థమయి తగిన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. హాస్టళ్లలో లేదా మిడ్ డే మిల్స్ భోజనం విషయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. హాస్టల్ పరిధిలో ఉండే శానిటేషన్, డ్రైనేజీ, బుష్ క్లియరెన్స్ సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలన్నారు. డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలం కంటే ముందే జూన్ లోపు అన్ని కాలువలను డీ-సిల్టేషన్ (పూడిక తీత) చేయించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అధికారులతో మాట్లాడి హాస్టల్స్ లో డిసిన్ఫెక్షన్ (క్రిమిసంహారక చర్యలు) చేయించాలని కలెక్టర్ సంక్షేమ అధికారులను ఆదేశించారు. అలాగే కిటికీలకు మెష్ (జాలిలు) ఉండేలా చూడాలన్నారు. హాస్టల్ ఆవరణలో ఎలుకల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖీూ ప్లాంట్లు మరియు మరుగుదొడ్ల మరమ్మత్తులకు సంబంధించి తయారు చేసిన ఎస్టిమేట్ లను వెంటనే పంపించాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. టాయిలెట్ లను నిర్మించే సమయంలో సెప్టిక్ ట్యాంకులు సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలల్లో ఉన్నటువంటి గర్ల్స్ హాస్టల్ లో మరమ్మతుల పనులు త్వరితగతిన చేయించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో, పాఠశాలలో నీటి నమూనాలను 15 రోజులకు ఒక్కసారి సేకరించి పరీక్షించాలని అదే విధంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నీటి నమూనాలను సేకరించి పరీక్షించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిపిఓ లను ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కోట,వాకాడు మండలాల విభజన రాజకీయ కుట్ర,,,

**సిలికాన్,ఇసుకలో ఓ బి సి,ఎస్సీ, ఎస్టీలకు వాటా ఇవ్వాలి,,, కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్...,**




కోట : మార్చి 6 (శ్రీ చక్ర):రాష్ట్ర,దేశ రాజకీయాల్లో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిన కోట,వాకాడు మండలాల విభజన రాజకీయ కుట్ర అని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ పేర్కొన్నారు. శుక్రవారం కోట మండలం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. కోట,వాకాడు మండలాలు రామలక్ష్మణుల్లాగా అనుబంధం ఉన్న మండలాలు అని,ఈ మండలాలు విభజన ప్రక్రియలో రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. నేదురమల్లి జనార్దన్ రెడ్డి, నల్లపురెడ్డి వంటి ప్రముఖులు రాష్ట్ర,దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. కోట,వాకాడు ప్రాంతాల్లో రెండు సామాజిక వర్గాలు అధికంగా ఉన్నాయన్నారు. ఒకటి రెడ్లు, రెండోది ఎస్సీలన్నారు. రాబోవు డీలిమిటేషన్ ప్రక్రియలో గూడూరు ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాన్ని జనరల్ చేసే ఉద్దేశంతోనే పై రెండు సామాజిక వర్గాల ప్రాబల్యాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన రాజకీయ చతురతను ప్రదర్శించారన్నారు. కోట మండలాన్ని నెల్లూరు జిల్లాలో, వాకాడు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడం దారుణమన్నారు. దుగరాజ పట్టణం మేజర్ పోర్టు స్థానంలో, నౌకాశ్రయం కట్టడం వల్ల ఈ ప్రాంత నిరుద్యోగులకు, రైతులకు, ఇటువంటి ఉపయోగం ఉండదన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో,దుగరాజ పట్టణం మేజర్ పోర్టు నిర్మాణం జరిగితే, లక్ష రూపాయలు జీతాలు ఇచ్చే మంచి ఉద్యోగాలు వస్తాయన్నారు. రైతుల భూములు విలువ పెరిగి కోటీశ్వరులు అవుతారన్నారు. సిలికాన్ గనులను ఎన్టీఆర్ మనవడికి కట్టబెట్టారని, ఇది బంధుప్రీతి కాదా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. నిరుద్యోగులైన ఎస్సీలు, ఓబీసీలు కోట మండలంలో అధికంగా ఉన్నారని, వారికి సిలికాన్ గనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. బిజెపి,కూటమి ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకం కూలీల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. ప్రతి ఇంటిలో ముగ్గురు బిడ్డలు కనాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, చంద్రబాబు నాయుడు కుటుంబంలో ముగ్గురు బిడ్డల్ని కని,రాష్ట్ర ప్రజలకు సందేశం ఇస్తే బాగుంటుందన్నారు. చంద్రబాబు నాయుడు ఒకే బిడ్డను కన్నాడు. ఆయన కొడుకు లోకేష్ కూడా ఒక కొడుకుని కన్నాడు. మీ ఇంట్లో ఒక బిడ్డ ఉండాలి,పేదల ఇళ్లల్లో ముగ్గురు బిడ్డలు ఉండాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మీంజూరు. మాధవ్,అన్ బిన్ సువడగల్ చైర్మన్ భూపతి మోహన్ సాయి,చందనమూడి శివ,గాడి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర భాద్యతల స్వీకారం





తిరుమల, మార్చి 06(శ్రీచక్ర)ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం ముందు ఈవో మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. శ్రీవారి భక్తులకు సాటి భక్తుడిగా సేవ చేస్తానని చెప్పారు. భక్తుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో భక్తులకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## ఆన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



కోట :మార్చి 6 (శ్రీ చక్ర):చిల్లకూరు మండలం కడివేడు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం ఆన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి చేతుల మీదుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదోతరగతి ప్రధానమైన ఘట్టమని ప్రతి ఒక్కరూ శ్రద్ధతో చదివి పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలను సాధించి అటు కన్నవారికి ఇటు చదువు చెప్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ప్రతి వ్యక్తికి చదువు ఒక ఆయుధమని ఆస్తిపాస్తులు లేకున్నా చదువు ఒకటి ఉంటే ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చని ఈ సందర్భంగా భూపతి మోహన్ సాయి విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తమ సంస్థ ద్వారా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్,కొత్తూరు సుబ్రమణ్యం,హైస్కూల్ ఇంచార్జి హెడ్ మాస్టర్ సజీవన, ఉపాధ్యాయులు ముని,భాస్కర్,శ్రీనివాస మూర్తి,కోటయ్య,చిల్లకూరు చిత్రలేఖనం ఉపాధ్యాయులు పాల మల్లికార్జున రావు,పాల్ సురేంద్ర, సిఆర్పీ భాస్కర్,వాసు పాల్గొన్నారు.

## ఘనంగా వాకా.విజయ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు.., భారీ స్థాయిలో బాణా సంచా పేల్చిన వి బి ఆర్ అభిమానులు..,





కోట :మార్చి 6 (శ్రీ చక్ర):కోట మండలం విద్యానగర్ కు చెందిన టీడీపీ తిరుపతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి,మాజీ సెన్సార్ బోర్డు చైర్మన్ వాకా విజయ భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు కొత్తపాలెం రోడ్డు ప్రక్కనే భారీగా భాణా సంచాలతో కుటుంబ సభ్యులు నడుమ ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలుకు కోట,వాకాడు,చిట్టమూరు మండలాల నుండి టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా వాకా విజయభాస్కర్ రెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి అందరకి పంచి పెట్టారు. అనంతరం వాకా.విజయభాస్కర్ రెడ్డి ని కలిసి పూలమాలలు, శాలువాలు తో సత్కరించి,బొకే లతో జన్మదిన వేడుకలు తెలిపారు. అయితే విద్యానగర్ లో వాకా విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎప్పుడూ జరగనీ రీతిలో ప్రస్తుతం ఆయన అభిమానులు వినూత్న రీతిలో జన్మదిన వేడుకలు జరిపారు. అంతేకాకుండా ఈ జన్మదిన వేడుకలు అందరిని ఆకట్టుకునే విధంగా అభిమానులు నిర్వహించడం జరిగింది. భారీ స్థాయిలో బాణా సంచా కాల్చడం అందరిని అబ్బురపర్చింది. వాకా విజయ భాస్కర్ రెడ్డి సీనియర్ టీడీపీ నాయకులు కావడంతో జన్మదిన వేడుకలు కు భారీ సంఖ్యలో హాజరవ్వడం జరిగింది.

## లక్ష్మీ పాలెం లో వైభవంగా శ్రీవారి రథోత్సవ కార్యక్రమం

బద్వేలు ,గోవింద నామస్మరణతో మారు మ్రోగిన లక్ష్మీపాలెం బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ కార్యక్రమం గ్రామ మాడవీధుల్లో వైభవంగా జరిగింది రాష్ట్ర నలుమూలల నుంచి భక్తుల వేలాదిగా ఉదయం నుంచే తరలివచ్చారు నూతన రథానికి సహకరించిన దాతలకు ముందుగా రథంపై సన్మాన కార్యక్రమం చేశారు అనంతరం భక్తుల గోవింద నామస్మరణ మధ్య గ్రామంలో రథోత్సవ కార్యక్రమం కనుల పండుగ జరిగింది భక్తుల దర్శన అనంతరం స్వామివారిని రథం పైనుంచి దించి గ్రామత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పెద్ద సంఖ్యలో భక్తులు మేళతాళాలతో భక్తులు రథోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# కొడుకుకి పునర్జన్మిచ్చిన తండ్రి

**రక్తం గ్రూప్ లు వేరైన కిమ్స్ కర్నూలులో విజయవంతంగా కిడ్నీ మార్పిడి**

**రాయలసీమలోనే అత్యాధునిక సదుపాయాలతో అరుదైన శస్త్రచికిత్స**

కర్నూలు, మార్చి 6 (శ్రీచక్ర): 28 ఏళ్ల కిత్రం ఆ తండ్రి కొడుకుకి జన్మిచ్చాడు, తిరగి 28 ఏళ్ల తర్వాత మళ్లీ పునర్జనిచ్చాడు. ఇందుకు వేదికైంది కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు. రక్తం గ్రూప్ సరిపోకపోయినా కిడ్నీ మార్పిడి చేయడం సాధ్యమని కిమ్స్ హాస్పిటల్ కర్నూల్ వైద్యులు మరోసారి నిరూపించారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు మధుకృష్ణకు ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. మధుకృష్ణకు 2025లో కిడ్నీ వైఫల్యం (కిడ్నీ ఫెయిల్యూర్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అతని రక్తగ్రూప్ o+ పాజిటివ్ కాగా, కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చిన తండ్రి గోరంట్ల గారి రక్తగ్రూప్ o:+ పాజిటివ్ కావడంతో రక్తగ్రూప్ సరిపోలలేదు. దీంతో కర్నూలు, హైదరాబాద్ ప్రాంతాల్లోని పలు ఆసుపత్రులను సంప్రదించినా కిడ్నీ మార్పిడి సాధ్యం కాలేదు. అయితే 2025 నవంబర్‌లో కిమ్స్ హాస్పిటల్ కర్నూలుకు వచ్చి నెఫ్రాలజిస్ట్ మరియు ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డా. కె. అనంతరావును సంప్రదించారు. రోగిని పూర్తిగా పరిశీలించిన అనంతరం ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయవచ్చని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక వైద్యపద్ధతులు అనుసరించి ఫిబ్రవరి 13, 2026న కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం ఫిబ్రవరి 21న రోగిని డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం బాగుండగా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి 1 ఎంజి/డెసిలీగా ఉంది. ఈ




శస్త్రచికిత్సలో డా. కె. అనంతరావు, డా. వై. మనోజ్ కుమార్, డా. ఉమా మహేశ్వరరావు, డా. అక్తర్, డా. భువనేశ్వరి తదితర వైద్యుల బృందం పాల్గొన్నారు. ఈ శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. అనంతరావు. రక్తగ్రూప్ సరిపోని పరిస్థితుల్లో కిడ్నీ మార్పిడి చేయడం సాంకేతికంగా చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఇందుకోసం ముందుగా రోగి శరీరంలో ఉన్న యాంటీబాడీలను తగ్గించే ప్రత్యేక చికిత్స (డీసెన్సిటైజేషన్) చేయాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్లను నివారించేందుకు వ్యాక్సిన్లు ఇవ్వడంతో పాటు, కొత్త యాంటీబాడీలు ఏర్పడకుండా ఉండేందుకు రిటుక్సిమాబ్ అనే ఇంజెక్షన్ ఇస్తారు. అలాగే శరీరంలో ఉన్న యాంటీబాడీలను తొలగించేందుకు ప్లాస్మా ఎక్స్ఛేంజ్ వంటి ప్రక్రియలు నిర్వహిస్తారు. యాంటీబాడీ స్థాయి 1:4 కంటే తక్కువకు వచ్చిన తర్వాతే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేపడతారు. ఇలాంటి అత్యాధునిక చికిత్సలు, సదుపాయాలు చాలా పెద్ద ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉండవు. అయితే ప్రస్తుతం ఈ అన్ని సదుపాయాలు కిమ్స్ హాస్పిటల్ కర్నూల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కిమ్స్ హాస్పిటల్ కర్నూలులో ఇప్పటివరకు 80కు పైగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. వీటిలో పిల్లలకు చేసిన మార్పిడి, స్వాప్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ ట్రాన్స్‌ప్లాంట్లు, కెడావర్ ట్రాన్స్‌ప్లాంట్లు మరియు హైరిస్క్ ట్రాన్స్‌ప్లాంట్లు ఉన్నాయి. రాయలసీమ ప్రాంతంలోని కిడ్నీ రోగులకు ఇది ఒక మంచి అవకాశం. కిడ్నీ మార్పిడి కోసం మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు కర్నూలులోనే అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## వేసవికి ముందస్తు ఉపశమన చర్యలు

**కూడళ్లలో హరిత పందిర్లు, చలివేంద్రాల ఏర్పాటు**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**



కర్నూలు, మార్చి 06 (శ్రీచక్ర): ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఎండ నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పాయింట్ల వద్ద హరిత పందిళ్లు (గ్రీన్ షేడ్ నెట్స్) ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్‌పోస్ట్ నుండి బళ్లారి చౌరస్తా వరకు ఉన్న ప్రధాన కూడళ్లు, వెంకటరమణ కాలనీలో ట్రాఫిక్ పాయింట్లు, నగరపాలక సంస్థ తాత్కాలిక కార్యాలయం వద్ద పార్కింగ్‌ప్రదేశంవంటిచోట్లహరిత పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలఏర్పాటుకుసైతంచర్యలుతీసుకోవాలని కమిషనర్ సూచించారు. కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, డిఈలు, ఏఈలు ఉన్నారు.

## క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి:కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు, మార్చి 06 (శ్రీచక్ర): తల్లిదండ్రులు పడే కష్టాలను గుర్తించి, విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. నగరం లోని కిసాన్ ఘాట్ వద్ద ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఓ.ఖ.(ఒూ) నిధులతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు మంజూరైన బస్సును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తను ఎంపీగా గెలిచిన తర్వాత, సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది వచ్చి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే నర్సింగ్ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఒక బస్సు కావాలని అడగడం జరిగిందన్నారు. ఆ రోజు ఇచ్చిన హామీలో భాగంగా ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద బస్సును శాంక్షన్ చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారు కాబట్టి, ప్రతి ఒక్కరూ ఈ బస్సును చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్ల ఇచ్చే సలహాలను పాటిస్తూ చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలకు కూడా బస్సు కావాలని కోరడం జరిగిందని, వచ్చే బడ్జెట్‌లో మెడికల్ కాలేజీకి తప్పకుండా నిధులు కేటాయించి బస్సు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో ఈ కాలేజీకి ఏ అవసరం ఉన్నా తన వంతు సహకారం అందిస్తానన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ క్లినికల్ ట్రైనింగ్, ఇతర విద్యా పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులకు ఈ బస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్, సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్లు పంపిణీ.

శిరివెళ్ళ. (విచక్షణ ప్రతినిధి)మండల కేంద్రంలోని కస్తూరి భా బాలికల విద్యా వసతి గృహంలో ఎస్సై మధుసూదన చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థినిలకు పరీక్ష ప్యాడులను లను పంపిణీ చేశారు. దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తరఫున కస్తూరిబా గాంధీ పాఠశాలలోని 50మంది విద్యార్థులతోపాటు ఆయా జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నటువంటి వందలాదిమంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రశాంతమైన వాతావరణంలో కృషి పట్టుదలతో ఇష్టపడి చదువుతూ ఉత్తమ మార్కులు సాధించాలని ఎస్సై మధుసూదన పిలుపునిచ్చారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇది ఒక ప్రోత్సాహకర బహుమతిగా భావించి పోటీపడి చదివి అధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై మధుసూదన సూచించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ మంచిగా చదివి పరీక్ష కార్డుల కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఈటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లు దాతల సహాయ న వా కా రా ల తో అందజేయడం తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల శ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి :జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, మార్చి 06 (శ్రీచక్ర): రోడ్డు ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, సత్ ప్రవర్తనతో మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం ఏ.పి.ఎస్. ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ సంస్థలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ ) పెంపొందించడంలో ఆర్టీసీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.. డ్రైవర్లు సత్ ప్రవర్తనతో మెలగుతూ ప్రయాణికులకు మర్యాదపూర్వకంగా, గౌరవంతో సేవలు అందించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించిన కలెక్టర్, కొంతమంది డ్రైవర్లు వంతెనలపై, రహదారులపై ఓవర్‌టేక్ చేయడం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. నిబంధనలను తప్పకుండా పాటిస్తూ రాష్ డ్రైవింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతి డ్రైవర్ తన కుటుంబాన్ని మాత్రమే కాదు, బస్సులో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడి కుటుంబ భద్రతను కూడా గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా వాహనం నడపాలని అన్నారు. ఇటీవల జరిగిన చిన్నటేకూరు బస్సు ప్రమాదం తనను కలచివేసిందని పేర్కొన్న కలెక్టర్, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రతి నెలా సుమారు 25 నుండి 30 మంది రోడ్డు ప్రమాదాల్లో






ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో ఎక్కువ మంది యువత ఉండటం ఆందోళనకరమని తెలిపారు. అందువల్ల ఓవర్ స్పీడ్‌కు వెళ్లకుండా నిర్ణీత వేగంతోనే వాహనాలు నడపాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా బస్సులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. ప్రజల్లో ఆర్టీసీకి మంచి పేరు రావాలంటే సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, త్రాగునీరు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్.టి.సి పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ విషయంలో లోపాలు గుర్తించినందుకు ఎమ్మిగనూరు డిపో మేనేజర్‌పై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని హెచ్చరించారు. డ్రైవర్ల సంక్షేమానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ప్రయాణ సౌకర్యం అందించడంలో ఆర్టీసీ డ్రైవర్లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. పి రాఘవ కుమార్, రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధాల ప్రదర్శన**

**పోలీసు వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన**





కర్నూలు, మార్చి 6 (శ్రీచక్ర): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ఆయుధాల ప్రదర్శన ఏర్పాటు చేసి, ఆయుధాల వినియోగం మరియు వాటి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్‌లలో కూడా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా తెలియజేశారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, శక్తి యాప్, శక్తి టీమ్ వాట్సాప్ నెంబర్ 7993485111, పోలీసు హెల్ప్‌లైన్ డయల్ 112, మహిళల భద్రత హెల్ప్‌లైన్ 181, చైల్డ్ లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 గురించి విద్యార్థులకు వివరించారు. డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, బైనాక్యులర్ వినియోగం గురించి ప్రదర్శన ద్వారా తెలియజేశారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, పోలీస్ విధుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ విజయ లక్ష్మి, ఆర్ఐ జావేద్, ఎస్సైలు శ్రీనివాస్, గోపినాథ్, తిమ్మయ్య, , ఎన్‌సీసీ విద్యార్థులు, నారాయణ, సిరాక్, సర్వే పల్లి రాధాక్రిష్ణ పాఠశాలల విద్యార్థి, విద్యార్థినిలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 26 నుండి ఏప్రిల్ 05 వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు



తిరుపతి ,మార్చి 06(విచక్షణ ప్రతినిధి). ఏప్రిల్ 1న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం? మార్చి 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంకడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 26 నుండి ఏప్రిల్ 05వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి.ఇందులో భాగంగా ఆలయంలో మార్చి 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 26న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి.బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :తేదీమార్చి 27. 03.2026.ఉదయం ? ధ్వజారోహణం (ఉదయం 9.30 నుండి 10.15 గంటల వరకు వృషభ లగ్నం), ఉదయం 11 గం.ల నుండి 12 గం.ల వరకు శ్రీరామనవమి ఆస్థానం, సాయంత్రం 4 గం.ల నుండి పోతన జయంతి, కవి సమ్మేళనం.రాత్రి ? శేష వాహనం28.03.2026.ఉదయం ? వేణుగానాలంకారమురాత్రి ? హంస వాహనం29.03.2026.ఉదయం ? వటపత్రశాయి అలంకారమురాత్రి ? సింహ వాహనం30.03.2026.ఉదయం ? నవనీత కృష్ణాలంకారమురాత్రి ? గం.లకు కాంత కోరిక, ఎదుర్కోలు ఉత్సవంసాయంత్రం 06.30 గం.ల నుండి 08.30 గం.ల వరకు కాళీయమర్ధనాలంకారమురాత్రి ? అశ్వవాహనం04-04-2026ఉదయం ? చక్రస్నానంరాత్రి ? ధ్వజావరోహణం.ఏప్రిల్ 05వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నారు.

## ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మార్చి 06 (శ్రీచక్ర): ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా ఊఖం (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఊఖం (హ్యూమన్ పాపిల్లోమావైరస్ వ్యాక్సిన్) క్యాంపెయిన్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. 14 ఏళ్లు నిండి, 15వ ఏట అడుగుపెట్టే (14వ పుట్టినరోజు జరుపుకొని 15వ పుట్టినరోజుకు ముందున్న) బాలికలందరికీ ఈ వ్యాక్సిన్ వేయబడుతుందన్నారు. 'గార్డాసిల్-4' వ్యాక్సిన్‌ను 0.5 ఎఱ్ఱీ మోతాదులో ఎడమ చేతికి వేస్తారన్నారు. వయస్సు నిర్ధారణ కోసం ఆధార్ కార్డు మరియు తల్లిదండ్రుల నుంచి సమ్మతి పత్రం తప్పనిసరన్నారు. టీకా వేయించుకునే వారు 'జ-చితిని' పోర్టల్ లేదా స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. టీకా వేయించుకోవడానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆహారం తిని రావాలన్నారు. టీకా వేసుకున్న తర్వాత 30 నిమిషాల పాటు ఆరోగ్య కేంద్రంలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 19,704 మంది బాలికలను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ క్యాంపెయిన్



సుమారు 3 నెలల పాటు కొనసాగుతుందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, డి సి హెచ్ ఎస్ డా. జాఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక పరిస్థితి పై అవగాహన కార్యక్రమం

### మానసిక వైద్య నిపుణులు డాక్టర్ నారాయణ లావణ్య



మార్కాపురం మార్చి 6 (శ్రీ చక్ర)మార్కాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల రాయవరంనందు మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ డాక్టర్ నారాయణ లావణ్యవిద్యార్థినిలకు శారీరకమానసిక ఆరోగ్యంపట్ల అవగాహనకార్యక్ర మం నిర్వహించారు ఆడ పిల్లలు మానసికం గా బలంగా ఉండాలని, ఎవరికీతలవంచకూడదు అని, ఆశపెట్టినాలొంగ కూడదని, విద్యాప్రమణాలుపాటిస్తూముందుకు వెళ్తే అనుకున్నది సాధించడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట రమణ మేడం, వైస్ ప్రిన్సిపల్ అనంత లక్ష్మి మరియు ఉపాధ్యాయినులు అధ్యక్షత వహించారు. మహిళా దినోత్సవశు భాకాంక్షలుతెలుపుకున్నారు. మహిళలు ఎందులో తక్కువ లేకుండా అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, భవిష్యత్తులో ఇంకాసామాజి కంగా,విద్యాపరంగా, సాంకేతికంగా అభివృద్ధి కావాలని ప్రిన్సిపల్ వెంకట రమణ కోరారు.

## గ్రామ సర్వేలు సమస్యలు పరిష్కారానికి కోరుతూ.సబ్ కలెక్టర్కు వినతి పత్రం



మార్కాపురం మార్చి 6 ( శ్రీ చక్ర)మార్కాపురం గ్రామ సర్వేయర్లు తమ వివిధ సమస్యలు మరియు డిమాండ్ల పరిష్కారం కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తమ డిమాండ్లను తెలియజేస్తూ జిల్లా సర్వేయర్ గారికి మరియు ఆర్డీఓ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్వేయర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 6000 మంది గ్రామ సర్వేయర్లకు గ్రేడ్ -1 గా ప్రమోట్ చేస్తూ రూ.30,000/- పైగా బేసిక్ పే ఇవ్వాలని, రిసర్వే పనులకు తగిన సమయం, అవసరమైన ఎక్విప్మెంట్ మరియు స్టేషనరీ అందించాలని కోరారు. అలాగే రిసర్వేకు సంబంధించిన ఆం, ఉ, ఉఎ బిల్లులు ప్రతి నెలకు సంబంధించినవి అదే నెలలో చెల్లించాలని డిమాండ్ చేశారు. డిప్యూటేషన్‌లో ఉన్న సర్వేయర్లను తమ మండలాల్లోనే పనిచేసేలా చేసి, స్వామిత్వ కి సంబంధిత డిప్యూటేషన్లు రద్దు చేయాలని, డిపార్ట్మెంట్ పనులు తప్ప ఇతర పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే ఆఫీస్ టైమింగ్స్ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 వరకు మాత్రమే ఉండాలని, సెలవు రోజుల్లో పనిచేయడం సాధ్యం కాదని తెలిపారు.అదే విధంగా వార్షిక ఇంక్రిమెంట్లు సకాలంలో ఇవ్వాలని కోరుతూ, తమ డిమాండ్లు పరిష్కరించే వరకు రీ సర్వే పనులకు సహాయ నిరాకరణ కొనసాగిస్తామని గ్రామ సర్వేయర్లు తెలిపారు.

## రాష్ట్ర.మహిళా.కాంగ్రెస్. పార్టీ అధ్యక్షురాలికి.శుభాకాంక్షలు తెలిపినజిల్లా.మహిళా.కాంగ్రెస్ అధ్యక్షురాలు ర హీ న బేగం



మార్కాపురం మార్చి 5 ( శ్రీ చక్ర)మార్కాపురం. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు లంబా ఆ ల్క.వారి.ఆదేశాలు.మేరకు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా అమీర్బా బేగం ను నియమించడం జరిగింది అనంతరం విజయవాడలోనిఆంధ్ర రత్న భవనం నందు జరిగిన కార్యక్రమంలో భాగంగా మహిళా కాంగ్రెస్అధ్యక్షురాలుగానియమి తులైన. సందర్భంగా. ఆమెకు .హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన. ప్రకాశం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రహీనా బేగం పుష్పగిచం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో మహిళా కాంగ్రెస్ మరింత బలాన్ని చేరుకునే విధంగా మహిళలు కృషి చేయాలని పార్టీని బలోపేతం చేయాలని రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీది గెలుపే లక్ష్యంగా పనిచేయాలన ఆమె ఈ సందర్భంగా అన్నారు

## భాష్యం పాఠశాలలో ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు





మార్కాపురం మార్చి 6. (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో శుక్రవారం యూకేజీ ఐదవ తరగతి విద్యార్థుల పట్టభద్రుల దినోత్సవ వేడుకలు ప్రకాశం జోన్ జిఇఓ శ్రీ కృష్ణ గణేష్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రిన్సిపల్ కేవీ.నాగరాజు ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం మండల తహశీల్దార్ కే.చిరంజీవి పాల్గొని విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందచేశారు. గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలతో విద్యార్థులలో చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని తహసీల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రత్యేకంగా అలరించారు. కార్యక్రమంలో పాఠశాల లిటిల్ చాంప్స్ ఇంచార్జ్ హేమసుధ, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి. జేసీ శ్రీనివాసులు





మార్కాపురం మార్చి 6 (శ్రీ చక్ర)మార్కాపురం ఈనెల 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలపై స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 3 వేల మందితో మహిళా దినోత్సవవేడుకలునిర్వహించబోతున్నట్లు తెలిపారు. దానికి అనుగుణంగా మెప్మా, ఐసిడిఎస్ శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర పథకాలు ప్రతిబింభించే విధంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. వేడుకలు హాజరయ్యే వారికి మంచినీరు, భోజన వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. ప్రభాకర్, డి ఎం హెచ్ ఓ టి. వాణిశ్రీ, ఐసిడిఎస్ ఇంచార్జి పిడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించాలి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే ఆదిమూలం



వరదయ్యపాలెం మార్చ్ 6(శ్రీ చక్ర)కెవిబి పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఏపీ అసెంబ్లీ సందర్శనడిప్యూటీ స్పీకర్ తో కలిసి అసెంబ్లీపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే.విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయ బృందం వారిని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. శుక్రవారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఐఎః పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు అమరావతి లోని ఏపీ అసెంబ్లీ సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో అక్కడే సమావేశాల్లో పాల్గొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తో మాట్లాడి విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తో కలిసి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, అసెంబ్లీ నిర్వహణ, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల పాత్ర, చీఫ్ విప్ పనితీరు వంటి అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ నందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి రాజకీయ నాయుకులు కావాలని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఎమ్మెల్యే ఆదిమూలం విద్యార్థులకు అవసరమైన భోజనం, వసతులు ఏర్పాటులను దగ్గరుండి చూసుకున్నారు. తామకు శాసనసభ కార్యకలాపాల పట్ల పూర్తి అవగాహన కల్పించిన ప్రభుత్వానికి, ప్రత్యేకంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కి విద్యార్థులు, ఉపాధ్యాయు బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోటలో ఘనంగా 'ఎన్.జీ.ఆర్ కూల్ డ్రింక్స్,ఐస్ క్రీమ్స్' ప్రారంభం

కోట : మార్చి 6 (శ్రీ చక్ర):కోట పట్టణంలో వినియోగదారులకు నాణ్యమైన శీతల పానీయాలను అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన 'ఎన్.జీ.ఆర్ కూల్ డ్రింక్స్, జ్యూస్ ఉ ఐస్ క్రీమ్స్' కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన జ్యూస్‌లు,ఐస్ క్రీమ్స్‌ను అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా అన్ని రకాల కూల్ డ్రింక్స్ ఇక్కడ లభించడం విశేషమని అన్నారు. యువత ఇలాంటి స్వయం ఉపాధి రంగాల్లోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ,నిర్వాహకులు వ్యాపారంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోట మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి,టీడీపీ మాజీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, దువ్వూరు జనార్ధన్ రెడ్డి,కోట ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్, ఎంపీటీసీ మొబీన్ బాష,బండి చిరంజీవి,అద్దాల శివకుమార్, వివిధ పార్టీల నాయుకులు, శ్రేయోభిలాషులు,పట్టణ ప్రముఖులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.





## అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




మార్కాపురం మార్చి 6 ( శ్రీ చక్ర) మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ అంగన్వాడి కేంద్రంలోని మహిళ శ్రేణులతో మరియు గర్భిణీ స్త్రీల తో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకో వడం జరిగింది కార్యక్రమంలో ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి గర్భవతులు బాలింతలకు వివరించడం అయినది, రిజిస్ట్రేషన్ ఎలా చేయించాలి దానికి సంబంధించి అమౌంట్ గురించి సిడిపిఓ పద్మావతి సూపర్వైజర్ లక్ష్మి కార్యకర్తలు ఓ పద్మావతి ఏ.శ్రీదేవి వి.సునీత అంగన్వాడి కేంద్రం చిరునామా భగత్ సింగ్ కాలనీ 61. 62. 63 పాల్గొనడం జరిగింది

## మద్యము తాగి బస్సు నడిపిన డ్రైవర్ కు జైలు శిక్ష





మంత్రాలయం, మార్చి 6,(శ్రీచక్ర) :మద్యం సేవించి బస్సు నడిపిన డ్రైవర్ వి శివశంకర్ అనే వ్యక్తికి శుక్రవారం జైలు శిక్ష పడిందని మంత్రాలయం సీఐ రామానుజులు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రితం మంత్రాలయం లోని రాఘవేంద్ర సర్కిల్ దగ్గర మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రామానుజులు ఆధ్వర్యంలో మంత్రాలయం ఎస్సై మల్లికార్జున తన సిబ్బంది తో పాటు వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్నూలు జిల్లా, ఉయ్యాలవాడ గ్రామము, ఓర్వకల్లు మండలం, చెందిన డ్రైవర్ శివశంకర్ రాయచూర్ నుండి మంత్రాలయం మీదుగా బెంగుళూరు కు వెళుతున్న బస్సును ఆపి బస్సు డ్రైవర్ వి .శివశంకర్ మద్యము సేవించినట్టు నిర్ధారణ అయినందున బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి బస్సులో ప్రయాణిస్తున్న వారిని వేరే బస్సులో ఎక్కించి వారి ప్రాణాలను కాపాడినందున బస్సులో ప్రయాణించే వారు మంత్రాలయం పోలీసులపై హర్షం వ్యక్తం చేసినారు. ఈరోజు అనగా మద్యము తాగి బస్సు నడిపిన బస్సు డ్రైవర్ శివశంకర్ ను కోర్ట్ లో హాజరు పరచగా ఇంచార్జ్ ఎమ్మిగనూరు జేఎఫ్ సియం కోర్టు మేజిస్ట్రేట్ బస్సు డ్రైవర్ శివశంకర్ కు 15 రోజుల జైలు శిక్ష విధించడమైనదని తెలిపారు. మద్యము తాగి వాహనాలు నడిపితే కేసులు తప్పవని సీఐ రామానుజులు హెచ్చరించారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం,




ఎమ్మిగనూరు,(రూరల్), మార్చ్, 6 (శ్రీ చక్ర):- గోనెగండ్ల మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోనెగండ్ల మండల దివ్యాంగుల సంగం అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ లో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి కోసం ఇంద్ర ధనస్సు పేరిట 7 పథకాలను అమలు చేసి ఇప్పటికే దేశంలో ఎక్కడ లేని విధంగా ఆరువేల రూపాయలను పింఛన్ ఇస్తున్నది కూటమి ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. అనంతరం నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గార్ల చిత్ర పాటలకు పాలాభిషేకం చేశారు. స్థానిక ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర

శనివారం మార్చి 07 2026

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత






జీలుగుమిల్లి మార్చి 6 (శ్రీచక్ర)జీలుగుమిల్లి జాతీయ రహదారిపై ఆపరేషన్ వజ్రప్రహర్ తనిఖీల్లో భాగంగా గురువారం తాటి ఆకుల గూడెం వద్ద ఆంధ్ర తెలంగాణ సరిహద్దు చెక్పోస్ట్ సమీపంలో అనుమానిత డీసీఎం వాహననీ (ౡ ఆ 07 యా 7775) వ్యానులు ఆపి తనిఖీ చేయగా 16 ప్లాస్టిక్ సంచులలో 597.930 కేజీల గంజాయిని గుర్తించి ఇద్దరు అనుమానితులను రెండు సెల్ ఫోన్లులను అదుపులో తీసుకుని విచారించగా వీటి విలువ సుమారు రూ. 3 కోట్ల 14 లక్షల 96, వేల500 వందల రూపాయలు విలువ ఉంటుందని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకుమార్ తెలిపారు. ఈ ఆపరేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది .వి .క్రాంతి కుమార్ .ఎస్సై .హెడ్ కానిస్టేబుల్ .కే .నాగేశ్వరరావు స్టేషన్ సిబ్బంది పి .శ్రీరామ్ మణికంఠ .డి. లక్ష్మణరావు .ఎం. రవికుమార్ .బి .మహేష్. టి. శ్రీనివాసరెడ్డి .ఎం సురేష్ పాల్గొన్నారు.

# రామచంద్రపురం డిగ్రీ కళాశాలలో స్టాల్స్ ఏర్పాటు





రామచంద్రపురం, మార్చి 6( శ్రీచక్ర)రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా కళాశాల ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటప్ప నాయుడు (నాయుడు మాస్టారు) ఈ స్టాల్స్ ని ప్రారంభించారు. కళాశాల విద్యార్థినిలు రకరకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయుడు మాస్టర్ మాట్లాడుతూ మీరందరూ భవిష్యత్తులో ఎంతో అభివృద్ధిని సాధించాలని, ప్రతి ఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని దాని వైపుగా మీ అడుగులు ముందుకు సాగి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని చదువుతోపాటు ఎంటర్ పెన్యూర్ గా ఎదగడానికి కావలసిన స్కిల్స్ ను కూడా నేర్చుకోవాలని, భవిష్యత్తులో ఇది విద్యార్థులకుఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు అధిక సంఖ్యలో స్టాల్స్ ఏర్పాటు చేసి వారికి వచ్చిన స్కిల్స్ అన్నిటిని ప్రదర్శించారు. భవిష్యత్తులో భావి వ్యాపారవేత్తలుగా ఎదగడానికి ఇదొక నాందిగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.వి.శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేసిన వంటలు ,గాజులు, ఇతర వస్తువులుఈ స్టాల్స్ లో అమ్మడం జరిగింది. విజ్ఞానాన్ని పెంచే ఆటలు ఆడించారు.ఈ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు గత వారం రోజులుగా అనేక రకాల పోటీలు నిర్వహిస్తూ వారిలో ఉన్న నైపుణ్యాలనువెలికి తీయడంలో కళాశాల ఎప్పుడు ముందంజలో ఉంటుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# కలెక్టర్ రంగంలోకి దిగి...



తిరుపతి, మార్చి 6, తిరుపతి జిల్లాలో తహసీల్దారు తీరుపై కలెక్టర్ వెంకటేశ్వర్ సీరియస్ అయ్యారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ భూ సమస్యపై విశ్రాంత సైనికుడు తహసీల్దారుకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. దీంతో ఆయన కలెక్టర్‌ను కలిశారు.. ఈ క్రమంలో పుల్లంపేట తహసీల్దారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులతోనే నేరుగా అధికారులకు ఫోన్ చేయించగా.. వారు నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో సస్పెండ్ చేస్తానని హెచ్చరించారుతిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తహసీల్దార్‌తో పాటూ రెవెన్యూ సిబ్బంది ఊహించిన షాకిచ్చారు. ఓ విశ్రాంత సైనికుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కలెక్టర్.. ఆ బాధితుడితో అధికారులకు ఫోన్ చేయించి అడ్డంగా బుక్ చేశారు. విశ్వేశ్వరరావు సైనికుడిగా పనిచేశారు.. పదవీ విరమణ తర్వాత పుల్లంపేట ప్రాంతంలో ప్రభుత్వం 5.44 ఎకరాల భూమి కేటాయించింది. అయితే గత 20 ఏళ్లుగా ఈ భూమిని కొందరు ఆక్రమించుకున్నారు.. బాధితుడు తహసీల్దారు చుట్టూ తిరిగి, తిరిగి విసుగొచ్చింది. ఎన్నిసార్లు వెళ్లి మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో విశ్వేశ్వరావు కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిశారుపుల్లంపేట తహసీల్దారు పుల్లారెడ్డి, వీఆర్వో బొమ్మి శ్రీనివాసులు తన సమస్యను పరిష్కరించడం లేదని కలెక్టర్ దగ్గర తన గోడు వెళ్లబోసుకున్నారు విశ్వేశ్వరరావు. వెంటనే స్పందించిన కలెక్టర్.. తన ఎదురుగానే తహసీల్దారుకు ఫోన్ చేయాలని సూచించారు. ఆయన వెంటనే ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని మరోసారి కోరారు. తహసీల్దారు మరోసారి నిర్లక్ష్యంగానే సమాధానం చెప్పారు. ఆ భూమికి పట్టా ఉన్న సంగతి నిజమే.. కానీ ఆ భూమి మీ ఆధీనంలో లేదు కాబట్టి సర్వే చేయడం కుదరదని తహసీల్దారు అన్నారు. వెంటనే కలెక్టర్ వెంకటేశ్వర్ జోక్యం చేసుకున్నారు. 'విశ్వేశ్వరరావుకు గతంలో ఇచ్చిన పట్టాను రద్దు చేసి మరో ఇవ్వడమో.. ప్రస్తుతం ఇచ్చిన భూమిలో ఆక్రమణలు తొలగించడమో చేయాలి.. పైగా ఆ భూమిని కబ్జా చేసినవారికి మద్దతు తెలుపుతావా' అంటూ కలెక్టర్ తహసీల్దారుపై మండిపడ్డారువిశ్వేశ్వరరావుకు చెందిన భూమి విషయంలో త్వరగా చర్యలు తీసుకోవాలని.. భూమిని కబ్జా చేసిన వాళ్లపై కేసు నమోదు చేయాలని తహసీల్దారును ఆదేశించారు కలెక్టర్ వెంకటేశ్వర్. ఈ పని త్వరగా పూర్తిచేయకపోతే.. ఇద్దర్ని సస్పెండ్ చేస్తానని తహసీల్దారు, వీఆర్వోను హెచ్చరించారు. అలాగే రేణిగుంట విమానాశ్రయానికి దగ్గరలో ప్రభుత్వ భూమి ఉంది. అయితే ఆ భూమిలో ఒకరు ప్లాట్లు వేస్తున్నారు.. స్థానికుడు ఒకరు స్పందించి వీఆర్వోకు ఫిర్యాదు చేశారు. అయితే రివర్స్‌లో వీఆర్వో నీకేం సంబంధమంటూ స్థానికుడ్ని ప్రశ్నించారు. దీంతో ఆ వ్యక్తి కూడా కలెక్టర్‌ను కలిసి వీఆర్వోపై ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్ నుంచి మరోసారి వీఆర్వోకు సదరు వ్యక్తి ఫోన్ చేశారు.. ఆయన మళ్లీ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో కలెక్టర్ ఫోన్ తీసుకుని మాట్లాడారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.. వెంటనే ప్లాట్లు వేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. కలెక్టర్ నేరుగా బాధితులతో ఫోన్లు చేయించి అధికారులకు షాకిచ్చారు.. సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. ఈ ఊహించని పరిణామంతో అధికారులు అవాక్కయ్యారు.

# శ్రీవారిని దర్శించుకున్న కవిత దంపతులు



తిరుమల,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం తన భర్త అనిల్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. గురువారం సాయంత్రం అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమలకు చేరుకున్నారు.కవిత మాట్లాడుతూ నేను నాలుగు సంవత్సరాలుగా పడుతున్న మనో వేదన స్వామి వారి దయతో తీరిపోయింది. సత్యం, న్యాయం , ధర్మం మావైపు ఉందని నేను చెప్తూ వచ్చాను.. స్వామి వారి దయతో కంప్లీట్ గా క్లీన్ చిట్ వచ్చింది.. అందుకే కాలినడకన వచ్చి స్వామివారికి మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ ప్రజల పక్షాన తెలంగాణ ఇంటి పార్టీగా పని చేయడానికి రానున్న రోజుల్లో రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నాం.. ఆ పార్టీకి స్వామి వారి ఆశీస్సులు, దయ ఉండాలని కోరుకున్నాను. తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాలుగా విడిపోయినా ప్రజలుగా కలిసి ఉండాలని, బాగుండాలని కోరుకున్న.. తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలు, ప్రజలు బాగుండాలని స్వామి వారిని కోరుకున్నానని అన్నారు.

# క్రిస్టియన్ కార్డు

## ఎవరికి లాభం... ఎవరికి నష్టం

విజయవాడ, మార్చి 6,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం 'మతం' చుట్టూ సాగుతున్న రాజకీయం పెను దుమారం రేపుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఒక నిర్దిష్ట మతానికే పరిమితమైన పార్టీగా చిత్రీకరించడంలో తెలుగుదేశం కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా శాసనమండలి వేదికగా జరిగిన పరిణామాలు, సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు వైసీపీని తీవ్రమైన ఆత్మరక్షణలో పడేశాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం నుంచి మతపరమైన అంశాల వైపు మళ్లుతోంది. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత విశ్వాసాలను ఆసరాగా చేసుకుని, ఆ పార్టీని ఒక క్రిస్టియన్ పార్టీగా ముద్ర వేయడం ద్వారా హిందూ ఓటు బ్యాంకును దూరం చేయాలనేది టీడీపీ పక్కా వ్యూహంగా కనిపిస్తోంది.శాసన మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు నేరుగా మండలి చైర్మన్ మోషేన్ రాజు, జగన్మోహన్ రెడ్డిలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి ఆజ్యం పోశాయి. తామంతా హిందువులమని, వారు క్రిస్టియన్లని ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది. దీనిపై మోషేన్ రాజు తాను హిందువునని స్పష్టం చేయడం, అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పడంతో సభలో ఆ వివాదం ముగిసినట్లు కనిపించినా, అసలు కథ సోషల్ మీడియాలో మొదలైంది.సభలో అచ్చెన్నాయుడు వెనక్కి తగ్గినప్పటికీ, టీడీపీ సోషల్ మీడియా విభాగం మాత్రం మోషేన్ రాజు గతంలో చర్చీల్లో పాల్గొన్న వీడియోలు, ఆయన మతపరమైన నేపథ్యాన్ని సూచించే ఫొటోలను బయటపెట్టింది. "నోటితో హిందువునని చెబుతూ, ఆచరణలో క్రిస్టియానిటీని పాటిస్తున్నారు" అనే అర్థం వచ్చేలా చేస్తున్న ప్రచారం వైసీపీని ఇరకాటంలో పడేసింది. ఈ పరిణామం వల్ల పార్టీ నాయకత్వం సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత కొన్ని రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చ జరగాలని వైసీపీ పట్టుబట్టింది. ప్రభుత్వం చర్చకు వెనకాడుతోందని ప్రచారం చేసుకున్న వైసీపీకి, తీరా చర్చ మొదలయ్యాక సీన్ రివర్స్ అయ్యింది. చర్చను తమకు అనుకూలంగా మలుచుకోవడంలో వైసీపీ సభ్యులు విఫలమయ్యారు. కేవలం సాంకేతిక అంశాల మీద కాకుండా, భావోద్వేగ అంశాల మీద ప్రభుత్వం చేసిన దాడిని వారు తిప్పికొట్టలేకపోయారు. వైసీపీ హయాంలోనే అపవిత్రం జరిగిందని, హిందూ ధర్మంపై ఆ పార్టీకి గౌరవం లేదని మంత్రులు చేసిన ఆరోపణలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. జగన్ 'డిక్లరేషన్' అంశాన్ని కూడా దీనికి ముడిపెట్టడంతో, వైసీపీ కేవలం ఒక మతానికే కొమ్ముకాస్తోందనే భావనను కలిగించడంలో టీడీపీ కూటమి సక్సెస్ అయ్యింది.రాజకీయాల్లో ఒకసారి ముద్ర పడితే దాన్ని చెరిపేసుకోవడం చాలా కష్టం. గతంలో బీజేపీపై ఉన్న 'హిందూత్వ' ముద్రను ఆ పార్టీ బలంగా వాడుకోగా, ఇప్పుడు వైసీపీపై పడుతున్న 'క్రిస్టియన్ పార్టీ' ముద్రను టీడీపీ ఎన్నికల అస్త్రంగా మలుచుకుంటోంది. జగన్మోహన్ రెడ్డి తాను అన్ని మతాలను గౌరవిస్తానని చెబుతున్నా, పార్టీలోని కీలక నేతల మతపరమైన నేపథ్యాలను సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టడం ద్వారా వైసీపీని హిందూ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. దీనివల్ల తటస్థంగా ఉండే హిందూ ఓటర్లు వైసీపీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. తిరుమల వంటి సున్నితమైన అంశాల్లో తడబడటం, సొంత పార్టీ నేతల మతపరమైన క్లారిటీ లేకపోవడం వైసీపీకి పెద్ద మైనస్ పాయింట్లుగా మారుతున్నాయి.

# రాజ్యసభకు ఇవాళ నితీష్, రేపు చంద్రబాబేనా?

విజయవాడ, మార్చి 6,బీహార్ రాజకీయాల్లో అజేయుడిగా నిలిచిన నితీష్ కుమార్, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడం భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపు. రాజ్యసభ ఎన్నికల్లో ఆయన స్వయంగా నామినేషన్ దాఖలు చేయడంతో, బీహార్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడబోతోందనేది స్పష్టమైంది. ఏపీలో కూడా జూన్ లోపు నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు ఉండటంతో.. నెక్ట్స్ చంద్రబాబు కూడా ఢిల్లీకి వెళ్తారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి.చంద్రబాబు నాయుడుకు ప్రస్తుతం 75 ఏళ్లు. నితీష్ కుమార్ కూడా దాదాపు అదే వయస్సులో ఉండటంతో ఈ పోలిక సహజంగానే వస్తోంది. ఏపీలో గత కొంతకాలంగా లోకేష్ ఎలివేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో లోకేష్ ప్రాధాన్యత పెరగడం, ముఖ్యమైన శాఖల నిర్వహణ, విదేశీ పర్యటనల్లో రాష్ట్ర ముఖచిత్రంగా మారడం చూస్తుంటే.. ఆయనను సీఎం పీఠంపై కూర్చోబెట్టి బాబు కేంద్రానికి వెళ్తారనే చర్చకు బలం చేకూరుస్తోంది. అయితే, నితీష్ లాగా చంద్రబాబుకు ఇది విశ్రాంతి సమయం కాకపోవచ్చు.బీహార్, ఏపీల మధ్య ఉన్న అతిపెద్ద వ్యత్యాసం బీజేపీ బలం . బీహార్‌లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది, నితీష్ కుమార్ పార్టీ ( జూనియర్ భాగస్వామిగా మారింది. అక్కడ నితీష్ వైదొలగడం బీజేపీకి అనివార్యమైన అవసరం. కానీ ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నం. ఇక్కడ బీజేపీ ఒక మైనర్ పార్టీ. చంద్రబాబు నాయుడు కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాదు, కూటమికి అసలైన సారథి. బాబు లేకుండా ఏపీలో కూటమి మనుగడ కష్టమని బీజేపీకి కూడా తెలుసని భావిస్తున్నారు. నితీష్ కుమార్ ఇటీవలి కాలంలో కొన్ని ఆరోగ్య సమస్యలను ఎదుర్కుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. విచిత్రంగా ప్రవర్తిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయి. దీనికి భిన్నంగా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయస్సులోనూ అత్యంత చురుకుగా పనిచేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పాలనాపరమైన సమీక్షలు, జిల్లాల పర్యటనలతో ఆయన బిజీగా ఉంటున్నారు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి ఆరోగ్య ఇబ్బందులు లేకపోవడం, ఆయన తన పదవిని వదులుకునే అవకాశం లేదని స్పష్టం చేస్తోంది.

# అవిశ్వాసం ఎటు పోతుందో...

విజయవాడ, మార్చి 6,ఏపీల శాసనమండలి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. శాసనసభకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గైర్హాజరవుతూ వస్తోంది. శాసనమండలిలో మాత్రం సంఖ్యా బలం ఉండడంతో గట్టి ప్రతాపమే చూపుతోంది. ఆ పార్టీకి చెందిన మోసేన్ రాజు మండలి చైర్మన్ గా ఉండడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రాధాన్యం దక్కుతోంది. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే ఈ క్రమంలో ప్రభుత్వాన్ని నియంత్రిస్తూనే వైసీపీ సభ్యులకు సభలో అవకాశం ఇస్తున్నారు అన్నది చైర్మన్ మోసేన్ రాజు పై ఉన్న ఆరోపణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుండడంతో ఎలాగైనా మండలి చైర్మన్ ను దించేయాలని కూటమి భావిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.అయితే నేరుగా కూటమి అవిశ్వాస తీర్మానం పెడితే రాజకీయంగా చెడ్డ పేరు వస్తుందని భావించి? తమ చేతికి మట్టి అంటకుండా ఆ అయిదుగురు ఎమ్మెల్సీలతో అవిశ్వాస తీర్మానం పెట్టించాలని కూటమి ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ ఐదుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. అయితే వారి రాజీనామాలను ఆమోదిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో బలం తగ్గిపోతుంది. అందుకే చైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించకుండా తీవ్ర జాప్యం చేస్తూ వస్తున్నారు. అయితే ఆ ఎమ్మెల్సీ లంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మండలి చైర్మన్ వారి వాదనలను తాజాగా విన్నారు. అయితే ఏ నిర్ణయం తీసుకోలేదు. అందుకే అవిశ్వాసం పెట్టేందుకు ఆ ఐదుగురు ఎమ్మెల్సీలు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.శాసనమండలిలో సంఖ్యాపరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఆ పార్టీకి ప్రస్తుతం 32 మంది ఎమ్మెల్సీల బలం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అందులో ఓ ఐదుగురు రాజీనామా చేయగా ఆమోదానికి నోచుకోలేదు. అయితే ఎక్కడ అనర్హత వేటు పడుతుందోనని చాలామంది ఎమ్మెల్సీలు వెనక్కి తగ్గుతున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఈ ఐదుగురు ఎమ్మెల్సీలతో పాటు మరికొందరు టిడిపి కూటమి వైపు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అందుకే ఈ ఐదుగురితో అవిశ్వాస తీర్మానం పెట్టించి.. మండలి చైర్మన్ ను గద్దె దించితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇవ్వొచ్చు అన్నది కూటమి ఆలోచన. అయితే వైసీపీకి చెందిన ఒకరిద్దరు బలమైన ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకునేందుకు కూటమి ప్రయత్నాల్లో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. రాజకీయ ఆర్థిక ప్రయోజనాలతో ఒకరిద్దరు ఎమ్మెల్సీలు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. ఒకవేళ మండలి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గితే.. ఏపీ రాజకీయాల్లో ఒక సంచలనమే. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# కలకలం రేపుతున్న విజయసాయి కామెంట్స్

నెల్లూరు, మార్చి 6, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వాతావరణంలో "కూటమి ఉన్నంత వరకు వైసీపీకి అవకాశం లేదు" అనే వ్యాఖ్యలు మరోసారి చర్చకు వస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు పార్టీ మాజీ నాయకుడు, మాజీ ఎంపీ వేణు బాకం విజయసాయి రెడ్డి చేసినవే. నిజానికి, ఆ వ్యాఖ్యలు చెప్పకపోయినా, వైసీపీ నాయకులు కూడా కూటమి బలంగా ఉన్నప్పటి వరకు తమకు విజయం సాధించడం కష్టమే అన్న విషయం అంగీకరిస్తున్నారు.గత ఎన్నికల్లో జనసేన పై కేంద్రీకృత విమర్శలు, వైసీపీ పరోక్ష చర్యల ద్వారా కూటమి బలాన్ని పెంచడమే ప్రధాన వ్యూహంగా నిలిచింది. పవన్ కల్యాణ్ ఈ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, "వైసీపీ కూటమికి బలాన్ని ఇచ్చింది, కాబట్టి కూటమి సరిగా ఉంటే విజయం సాధించగలదు" అని రాజమండ్రిలో ప్రకటించారు. ఎన్నికల సందర్భంలో, వైసీపీ కూటమి బలాన్ని బలపరిచే విధంగా ప్రవర్తించి..తన ఓటమికి స్వయంగా కారణం అయ్యింది.2024 ఎన్నికల్లో కూటమిలో భాగమైన మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో వెళ్లడమే వైసీపీకి సవాల్ గా మారింది అనడంలో డౌట్ లేదు. భవిష్యత్తులో కూడా కూటమి బలంగా ఉండటం వల్ల స్థానిక స్థాయిలో వైసీపీకి ఎదురుదెబ్బలు తగలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాజకీయ విశ్లేషకులు చెబుతున్న విధంగా, ప్రస్తుత ప్రభుత్వం పై వ్యతిరేకత ఎక్కువగా ఉండటం సాధారణమే. ప్రజలు అందకపోయిన సంక్షేమ కార్యక్రమాల కోసం నిరుత్సాహపడటం సహజమే, కానీ ఇది వైసీపీకి నేరుగా లాభం ఇవ్వడం లేదు.అంచనాల ప్రకారం, వైసీపీ తనకు బలహీనంగా ఉన్న జిల్లాలపై ఎక్కువ దృష్టి పెట్టడం, బలంగా ఉన్న ప్రాంతాల్లో తక్కువ ఫోకస్ పెట్టడం వల్ల, ఓట్ల సమీకరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందువల్ల, ఒక ప్రాంతంలో ఓట్లు తగ్గినా, మరో ప్రాంతంలో వ్యూహాత్మకంగా పనిచేస్తే, అది సమతుల్యంగా బలం సమీకరించగలదు. చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ ( ఇప్పటికే తమ వ్యూహాలు సజావుగా అమలు చేస్తున్నారు.మొత్తంగా, కూటమి బలంగా ఉండడం, స్థానిక వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయడం వచ్చే నష్టాన్ని మరొక ప్రాంతంలో పూరించగలిగే అవకాశం కూటమికి ఉంది. ఉన్నంత వరకు వైసీపీకి విజయం సాధించడం చాలా కష్టం" వ్యాఖ్యలు వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి అన్న చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో కూటమిని ఎదుర్కోవడానికి వైసీపీ వ్యూహాలు ఎలా పనిచేస్తాయో చూడాలి.

# కీళ్ల నొప్పులకు ఇలా చెక్ పెట్టొచ్చు



మన వంటింట్లో లభ్యమయ్యే ఎన్నో పదార్థాలు అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయి. రుచి, సువాసనల కోసం వాడే వాటిలో అల్లం ఒకటి. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే అల్లం, యాంటీఆక్సిడెంట్లకు ప్రసిద్ధి. ప్రతిరోజూ ఒక చిన్న అల్లం ముక్కను తీసుకోవడం చాలా మంచిది. దీన్ని ఖాళీ కడుపుతో తినకూడదు. ఎందుకంటే కొందరికి కడుపులో అసౌకర్యం కలిగించవచ్చు.అల్లం ముక్కను ఉదయం 11 గంటల సమయంలో లేదా సాయంత్రం 4 గంటల సమయంలో తీసుకోవడం శ్రేయస్కరం. నేరుగా తినడానికి ఇష్టపడని వారు చాయ్‌లో కలుపుకోవచ్చు లేదా అల్లం నూరి మరిగించిన నీటిని తాగవచ్చు. ఈ అలవాటు ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపకరిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి అల్లం చాలా ఉపయోగపడుతుంది. ఇది ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలను నివారించవచ్చు. అలాగే, కడుపు ఉబ్బరం, తేన్పుల వంటి ఇబ్బందులను కూడా తగ్గించడానికి సహాయపడుతుంది. ప్రేగులకు సంబంధించిన వివిధ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి, మంచి మలబద్ధకం నివారణకు అల్లం చక్కటి మార్గం.అల్లం ఒక అద్భుతమైన యాంటీ-కొయాగ్యులెంట్. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది, తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. శరీరంలో రక్త ప్రసరణను క్రమబద్ధీకరించడంలో అల్లం కీలక పాత్ర పోషిస్తుంది. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ వంటి సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంగా నిలుస్తుంది.ప్రతిరోజూ అల్లం తీసుకోవడం వల్ల శరీరంలో ఏర్పడే వాపు తగ్గుతుంది. ఇది కీళ్ల నొప్పులు, ఇతర శరీర నొప్పుల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. అల్లంలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో నీరు చేరి ఉన్న వాపును తగ్గించడం ద్వారా, లేని బరువును తగ్గించి, నొప్పి నుండి విముక్తి పొందడానికి అల్లం దోహదపడుతుంది.కణాలకు నష్టం జరగకుండా అల్లం సమర్థవంతంగా నివారిస్తుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ తో పోరాడి కణాలను రక్షిస్తాయి, ఇవి పలు రోగాలు, చర్మ సమస్యలకు మూలం. మంచి ఆరోగ్యానికి తోడు, చర్మ సౌందర్యానికి కూడా అల్లం ఉపకరిస్తుంది. అయితే, అల్లంను అధికంగా తీసుకోకూడదు. దీని వల్ల ఏవైనా అసౌకర్యాలు తలెత్తితే వినియోగాన్ని నిలిపివేయడం మంచిది.అల్లంలోని జింజెరాల్ వికారం, వాంతులు, కడుపులో అసౌకర్యం వంటి లక్షణాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా గర్భిణులు, కీమోథెరపీ చేయించుకునే వారికి ఇది చాలా ప్రయోజనకరం. అల్లంలోని షాగోల్ శక్తివంతమైన నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. కండరాల నొప్పి, చేతులు లేదా కాళ్ళ నొప్పులకు కూడా ఋతుక్రమ సమయంలో వచ్చే తీవ్రమైన పొత్తికడుపు నొప్పి నుండి అల్లం తక్షణ ఉపశమనం అందిస్తుంది.

# పొట్లకాయ పప్పు" ఇలా చేస్తే ఆ టేస్టే వేరబ్బా..



తెలుగు వంటల్లో బాగా ప్రసిద్ధి చెందింది పొట్లకాయ (స్నేక్ గార్డ్). అంతే కాకుండా పొట్లకాయలో ఉండే ఫైబర్, విటమిన్ అ, విటమిన్ ః, ఐరన్, మాగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా.. కడుపు సమస్యలు తగ్గిస్తాయి. మధుమేహం ఉన్నవారికి కూడా పొట్లకాయ కూర అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకునే వారు తమ రోజువారీ ఆహారంలో పొట్లకాయ కూరను తప్పకుండా చేర్చుకోవాలి. వేసవికాలంలో ఎక్కువగా లభించే పొట్లకాయ తేలికగా జీర్ణమవుతుంది. దీన్ని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే శరీరంలో వేడి తగ్గించి, అలసటను దూరం చేయడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం ఉండటం వల్ల ఆరోగ్యాన్ని కాపాడే కూరగాయగా ఇది గుర్తింపు పొందడంతో పాటు పోషక విలువలు కూడా లభిస్తాయి. పొట్లకాయతో అనేక రకాల వంటకాలు చేయవచ్చు. సాదా పొట్లకాయ కూరతో పాటు పొట్లకాయ పప్పు, పొట్లకాయ పులుసు, పొట్లకాయ వేపుడు, పొట్లకాయ పెరుగు పచ్చడి వంటి వంటలు కూడా ఎంతో ప్రాచుర్యంలో ఉన్నాయి. అలానే పొట్లకాయ పప్పు తయారు చేయడం చాలా సులభం. దీనికి కందిపప్పు లేదా పెసరపప్పు రెండింటినీ వాడుకోవచ్చు. ఎలా చేయాలో మీకోసం ప్రత్యేకంగా.. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తలు క్రికెట్ గేర్ తెలుగు పుస్తకాలు ఆరోగ్య ఉత్పత్తులు ట్రావెల్ గైడ్ . పొట్లకాయ: 1 మధ్యస్థ పరిమాణంలో ఉన్నది (ముక్కలుగా కోసినది) పప్పు: 1 కప్పు (కందిపప్పు లేదా పెసరపప్పు) ’ ఉల్లిపాయ: 1 (చిన్న ముక్కలు) టొమాటో: 1 లేదా 2 (ముక్కలు) పచ్చిమిర్చి: 2-3 (చీలికలు) జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ "కొడవ స్టైల్ "పంది కర్రీ" ఎలా చేయాలంటే... "విజయ్ - రష్మిక" పెళ్లిలో కూడా ఇదే !" చింతపండు: కొద్దిగా (లేదా నిమ్మరసం) ఉప్పు, కారం, పసుపు: తగినంత పోపు దినుసులు: ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు, ఇంగువ తయారీ విధానం.. పప్పు ఉడికించడం: ముందుగా పప్పును శుభ్రంగా కడిగి, అందులో పొట్లకాయ ముక్కలు, టొమాటో ముక్కలు, పచ్చిమిర్చి, పసుపు మరియు సరిపడా నీళ్లు పోసి ప్రెజర్ కుక్కర్‌లో 3-4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. మెదపడం: పప్పు ఉడికిన తర్వాత ఆవిరి పోయాక మూత తీసి, అందులో రుచికి సరిపడా ఉప్పు, కారం మరియు కొద్దిగా చింతపండు పులుసు వేసి బాగా మెదపాలి. ంటలవతీబితిబవఎవనిబి పోపు పెట్టడం: ఒక చిన్న బాణలిలో నూనె లేదా నెయ్యి వేడి చేసి ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, కరివేపాకు మరియు ఇంగువ వేసి వేయించాలి. కలపడం: వేగిన పోపును తయారుచేసుకున్న పప్పులో కలిపి ఒక నిమిషం పాటు ఉడికించి దించేయాలి. చివరగా సన్నగా తరిగిన కొత్తిమీర చల్లుకుంటే ఎంతో రుచికరమైన పొట్లకాయ పప్పు సిద్ధం. ఇది అన్నం లేదా చపాతీల్లోకి చాలా బాగుంటుంది.

# రోజూ చపాతీలు తింటున్నారా – ఈ జాగ్రత్తలు అవసరం, లేదంటే..!!

ప్రస్తుత కాలంలో జీవన శైలి.. ఆహారపు అలవాట్లలో మార్పు కనిపిస్తోంది. ఎక్కువ మంది రాత్రి వేళ చపాతి తీనుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అధిక బరువుతో నియంత్రణతో పాటుగా అనేక ఆరోగ్య సమస్యలకు చపాతీ ఆహారం మేలు చేస్తుంది. ఇదే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. చపాతీలతో పాటుగా తీసుకునే కూరల విషయంలోనూ పలు సూచనలు చేసారు. చపాతీలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.. ఎవరికి సమస్యలు వస్తాయనే అంశం పైన స్పష్టత ఇస్తున్నారు. చపాతీలు సాధారణంగా గోధుమపిండితో తయారు చేస్తారు. ఇందులో ఉండే ఫైబర్ ఆరోగ్యానికి మంచిదేనని నిపుణులు చెబుతున్నారు. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుందని, మలబద్ధకాన్ని నివారిస్తుందని, పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందులో బి1, బి2, బి3, బి6, బి9, ఇ విటమిన్లతో పాటు ఐరన్, కాపర్, మాంగనీస్?, సిలికాన్, మెగ్నీషియం,



ఫాస్ఫరస్, పొటాషియం, అయోడిన్, జింక్, కాల్షియం వంటి ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయని పేర్కొంటున్నారు. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చని పేర్కొంటున్నారు. చపాతీలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయని, డయాబెటిస్?తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి మంచిది. చపాతీల్లో ఉండే బి విటమిన్లు, జింక్, ఇతర ఖనిజాలు చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహకరిస్తాయి. చపాతీలు గుండె ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. సెంటిమెంట్..!! చపాతీలు తీసుకుంటూనే... జాగ్రత్తలు అవసరం చపాతీ ఆరోగ్యానికి మంచిదే కదా అని ఎక్కువ నూనె, నెయ్యితో చేసుకోవడం వల్ల బాడీలో అనవసర కొవ్వులు చేరతాయని నిపుణులు చెబుతున్నారు. పుల్కా చేసుకొని తింటే మరీ మంచిదని పేర్కొంటున్నారు. మార్కెట్లో దొరికే పిండిలో మైదా కూడా కలిసి ఉంటుందని, కాబట్టి ముడి గోధుమలు తీసుకొని స్వయంగా పట్టించుకొని ఆ పిండితో చపాతీ చేసుకుంటే మంచిది. చపాతీ లో కాంబినేషన్ కోసం పప్పు.. బంగాళాదుంప కర్రీ అని కాకుండా అన్ని రకాల కాయగూరలతో చేసిన కూరలు తీసుకోవడం వల్ల పోషకాలన్నీ శరీరానికి అందుతాయని సూచిస్తున్నారు. ఈ క్రమంలో క్యారెట్ ముక్కలు, బీన్స్, పాలకూర వంటి వాటిని ఉడికించి, గోధుమ పిండి కలుపుకొని చపాతీలు చేసు కుంటే అటు రుచికి, ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యం. గోధుమపిండికి రాగి పిండి, సోయాబీన్ పిండి, చిరుధాన్యాలతో తయారుచేసిన పిండి వంటివి కూడా కలుపుకొని చపాతీ తయారు చేసుకోవచ్చు.



# కోనసీమ స్పెషల్ "కోడిగుడ్డు – ఎండు రొయ్యలు కూర" ఎలా చేయాలంటే..?

కోడిగుడ్డు.. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల వరకు అందరి ఆహారంలో ఒక ముఖ్య భాగం. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యాన్ని అందించే వనరు కావడమే దీని ప్రత్యేకత. కేవలం రుచికే కాకుండా, శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను అందించడంలో గుడ్డును మించిన ఆహారం లేదని చెప్పవచ్చు. గుడ్డు అనేది పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఆరోగ్యానికి మేలు చేయడమే.. కాకుండా ఎక్కువగా ఇష్టపడే ఆహారంగా గుర్తింపు పొందింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలో సముద్రపు ఆహారంతో చేసే వంటకాలకు ప్రత్యేక స్థానం ఉంది. అందులో కోడిగుడ్డు - ఎండు రొయ్యల ఇగురు ఒక ప్రత్యేక రుచికరమైన వంటకం. ఎండు రొయ్యల సువాసన, గుడ్ల మృదుత్వం, మసాలాల తాళింపు కలిసి ఈ కూరకు ఘుమఘుమల రుచి ఇస్తాయి. వేడి అన్నం, నెయ్యి చుక్క, పక్కన ఉల్లిపాయ ముక్కలతో తింటే అద్భుతంగా ఉంటుంది. రొయ్యలను గుడ్డ రొయ్యలు రొయ్యల కూర కర్రీ కావలసిన పదార్థాలు... ఎండు రొయ్యలు - 1 కప్పు కోడిగుడ్లు - 4 నుంచి 5 (ఉఇలా చేస్తే వేసవిలో చలచల్లగా.. " ఉల్లిపాయలు - 2 (సన్నగా తరిగినవి) టమోటాలు - 2 (ముక్కలు) పచ్చిమిర్చి - 2 ’ అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్ కారం - 1 టీస్పూన్లు పసుపు - టీస్పూన్ ధనియాల పొడి - 1 టీస్పూన్ జీలకర్ర పొడి - టీస్పూన్ గరం మసాలా - టీస్పూన్ కరివేపాకు - కొద్దిగా కొత్తిమీర - అలంకరణకు ఉప్పు - తగినంత నూనె - 3 టేబుల్ స్పూన్లు ఐచ్ఛికంగా: చింతపండు రసం లేదా చింతచిగురు - కొద్దిగా వంకాయ లేదా బీరకాయ ముక్కలు - ఒక చిన్న కప్పు తయారీ విధానం.. ఎండు రొయ్యలు శుభ్రం చేయడం.. ముందుగా ఎండు రొయ్యల తలలు, తోకలు తీసేయాలి. వాటిని వేడి నీటిలో 10 నిమిషాలు నానబెట్టి బాగా కడిగి నీరు పిండేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గి రుచి మెరుగవుతుంది. గుడ్లు సిద్ధం చేయడం.. కోడిగుడ్లను ఉడికించి, పై పొట్టు తీసి, స్వల్పంగా గాట్లు పెట్టాలి. ఇలా చేస్తే మసాలా లోపలికి బాగా పడుతుంది. తాళింపు ఉ మసాలా.. పాన్‌లో నూనె వేసి వేడి అయ్యాక ఆవాలు, జీలకర్ర (ఐచ్ఛికం) వేయాలి. కరివేపాకు, పచ్చిమిర్చి వేసి తాళింపు ఇవ్వాలి. తర్వాత ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ముదురు వాసన పోయే వరకు కలపాలి. ఎండు రొయ్యలు వేయించడం.. శుభ్రం చేసిన ఎండు రొయ్యలను వేసి మధ్య మంటపై 5-7 నిమిషాలు దోరగా వేయించాలి. ఈ దశలోనే మంచి సువాసన వస్తుంది. కూర మగ్గించడం.. టమోటా ముక్కలు వేసి మెత్తబడే వరకు ఉడికించాలి.

# డయాబెటిస్ కంట్రోల్ చేసే ఈ పండ్లు తినండి!





టైప్ 2 డయాబెటిస్ బారిన పడినవారు పండ్లు తినాలి అన్నా భయపడతారు. అయితే కొన్ని పండ్లు చక్కెర నియంత్రణకు బాగా తోడ్పడతాయి. డయాబెటిస్ బాధితులు పండ్లు తినకుండా నిషేధం విధించుకునే బదులు ఎప్పుడు తినాలి?ఏం తినాలి? ఎంత తినాలి? అనేది తెలుసుకోవటం ముఖ్యం. టైప్ 2 డయాబెటిస్ బాధితులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, పీచు అధికంగా ఉండే పండ్లను తినటం చాలా మంచిది..

**యాపిల్స్**

టైప్ 2 డయాబెటిస్ తో బాధపడేవారుయాపిల్స్ తినటం చాలా మంచిది. యాపిల్ లో పీచు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. యాపిల్స్ లో చక్కెర నెమ్మదిగా విడుదలవుతుంది. మంచి పీచుకు తొక్కతో సహా ఒక చిన్న యాపిల్ తినండి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండటానికి యాపిల్ ముక్కలను నట్స్‌తో తినండి. ఇది చక్కెర పెరుగుదలను తగ్గించగలదు.

**జామకాయలు**

డయాబెటిస్ కంట్రోల్ చేసే మరో అద్భుతమైన పండు జామకాయ. ఇందులో అధిక పీచు, కొద్దిగా చక్కెర ఉంటాయి. విత్తనాలతో సహా తినడం అదనపు పీచుకు మంచిది. ఒక మీడియం సైజ్ జామకాయను రోజూ తీసుకోవచ్చు. రక్తపోటును ప్రభావితం చేయగల ఉప్పు లేదా మసాలా వాడకాన్ని మానుకోండి.

**బెర్రీలు**

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటి బెర్రీలలో పీచు ఉండి, చక్కెర చాలా తక్కువగా ఉంటుంది. చిన్న గిన్నెడు బెర్రీలను పెరుగు లేదా ఓట్స్‌లో కలుపుకోండి. ఇది తీపి కోరికలను తీరుస్తుంది.మీ షుగర్‌ను తగ్గిస్తుంది. కనుక బెర్రీలను ఆహారంలో భాగంగా చేసుకోండి. కానీ పరిమిత మోతాదులోనే చేసుకోవాలి.

**నారింజ**నారింజలో విటమిన్ సి, నీరు, పీచు ఉంటాయి. ఒక గ్లాసు జ్యూస్‌కు బదులు, ఒక మిడిల్ సైజ్ నారింజ పండు తినడం ఉత్తమం. నారింజ జ్యూస్‌లో పీచు ఉండదు, చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. పండు మొత్తాన్ని

**పియర్స్**

పియర్స్ కూడా డయాబెటిస్ తగ్గించటానికి దోహదం చేస్తుంది. పియర్స్ లో కరిగే పీచు ఉంటుంది, ఇది రక్తంలో చక్కెరను బాగా తగ్గిస్తుంది. రోజుకు ఒక చిన్న లేదా మీడియం సైజ్ పియర్‌ను ఎంచుకోండి. బాగా కడిగి తొక్కతో సహా తినండి. ఇది త్వరగా ఆకలి వేయకుండా సహాయపడుతుంది.

**నేరేడు**

ఇండియన్ బ్లాక్‌బెర్రీగా ప్రసిద్ధి చెందిన నేరేడు కూడా డయాబెటిస్ బాధితులకు మంచి ఎంపిక. వర్షాకాలంలో వచ్చే ఈ సీజనల్ ఫ్రూట్ రక్తంలో చక్కెర స్థాయిలకు దోహదపడుతుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.



# సమ్మర్ డ్రింక్.. పుచ్చకాయ జ్యూస్.. ఇదొక్కటి యాడ్ చేసుకుంటే..



పుచ్చకాయలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పుచ్చకాయలో దాదాపు 92 శాతం నీరు ఉంటుంది. అందువల్ల సమ్మర్ లో మన శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండటానికి ఇది అద్భుతమైన ఆహారం అని చెప్పొచ్చు. అలాగే పుచ్చకాయ శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సాయపడుతుంది. ఇక పుచ్చకాయన డెయిలీ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి.. రక్తపోటును అదుపులో ఉంచడానికి దోహదం చేస్తుంది. తద్వారా గుండె జబ్బుల ముప్పును చాలా వరకు తగ్గిస్తుంది. అయితే పుచ్చకాయను చాలా మంది కట్ చేసుకుని డైరెక్ట్ గా తింటారు. ఇంకొంతమంది మెత్తగా జ్యూస్ చేసుకుని తాగుతారు. అయితే సమ్మర్ లో సూపర్ టేస్టీ పుచ్చకాయ జ్యూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు.. ? పుచ్చకాయ జ్యూస్ తయారీ విధానం చూస్తే..? పుచ్చకాయ జ్యూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. పుచ్చకాయ ముక్కలు 3 పెద్ద కప్పులు, కొబ్బరి నీళ్లు 300ఎంఎల్, పంచదార 2 టీస్పూన్ లు, ఐస్ క్యూబ్స్ అర కప్పు తీసుకోవాలి ఇలా చేసి తింటే మళ్ళీ కావాలంటారు!" పుచ్చకాయ జ్యూస్ తయారీ విధానం చూస్తే.. తాజా పుచ్చకాయను తీసుకొని కడిగి, ముక్కలుగా కట్ చేసుకోవాలి. తర్వాత వాటి తొక్కలను తీసేసి గింజలను కూడా తీసేయాలి. ఆ తర్వాత చిన్నచిన్న ముక్కలుగా 3 కప్పుల పరిమాణంలో తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మిక్సీ గిన్నె తీసుకుని కట్ చేసి పెట్టుకున్న పుచ్చ ముక్కలను వేయాలి. ఇప్పుడు అందులో కొబ్బరి నీళ్లు, చక్కెర, ఐస్ ముక్కలు వేసి యాడ్ చేసుకోవాలి. అలా బాగా మిక్సీ పట్టుకోవాలి. అంతే సూపర్ టేస్టీ పుచ్చకాయ జ్యూస్ రెడీ అయినట్టే.. అయితే ఇందులో కొబ్బరి నీళ్లు వేసుకుంటే ఆ టేస్టే వేరు..

# స్పోర్ట్స్ న్యూస్

## మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ నాకు కాదు.. అతనికి ఇవ్వాలి : సంజూ శాంసన్




ముంబై: టీ20 వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో ఇండియా ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. పరుగుల ప్రవాహం సృష్టించిన ఆ మ్యాచ్‌లో ఇండియా ఏడు పరుగుల తేడాతో నెగ్గింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా ఏడు వికెట్ల నష్టానికి 253 రన్స్ చేసింది. అయితే బ్యాటర్ సంజూ శాంసన్ కేవలం 42 బంతుల్లో 89 రన్స్ చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వాంఖడే స్టేడియంలో బౌండరీల మోత మోగించాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. నువ్వా నేనా అన్నట్లుగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఆఖరి వరకు పోరాడింది. ఇంగ్లండ్ ఏడు వికెట్ల నష్టానికి 246 రన్స్ చేసి ఏడు పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఇంగ్లండ్ బ్యాటర్ బేథెల్ సూపర్ సెంచరీ కొట్టాడు. 48 బంతుల్లో 8 ఫోర్లు, ఏడు సిక్సర్లతో 105 రన్స్ చేసి ఔటయ్యాడు.అయితే భారత్ ఇన్నింగ్స్‌లో అత్యధిక రన్స్ చేసిన సంజూ శాంసన్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఆ అవార్డు అందుకున్న తర్వాత సంజూ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు దక్కాల్సింది కాదన్నారు. భారత జట్టు విజయంలో బౌలర్ బుమ్రా కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. గెలుపు క్రెడిట్ బుమ్రాకే దక్కుతుందని, అతనో ప్రపంచ మేటి బౌలర్ అని, తరానికి ఓసారి అలాంటి ఆటగాడు దొరుకుతారని, సెమీస్ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడని, ఈ అవార్డు వాస్తవానికి ఆయనకే దక్కాలని అన్నారు.డెత్ ఓవర్లలో బుమ్రా వేసిన బౌలింగ్ తీరు ప్రత్యేకమైందని, ఒకవేళ అలా బౌలింగ్ చేయకుంటే, బహుశా తాను ఇక్కడ నిలబడేవాడిని కాదన్నారు. ఈ విజయంలో బౌలర్లకే క్రెడిట్ దక్కుతుందన్నారు. కఠినమైన పరిస్థితుల్లో ఉత్తమంగా రాణించారన్నారు. ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో బుమ్రా యార్కర్లతో ఇంగ్లండ్ బ్యాటర్లను అడ్డుకున్నాడు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి తక్కువ పరుగులు ఇచ్చాడు. ఇండియా విక్టరీలో ఆ ఓవర్ అత్యంత కీలకంగా మారింది.

## టీ20 ప్రపంచ కప్ ఫైనల్: అహ్మదాబాద్ పిచ్‌పై ఆందోళన.. ఆ సెంటిమెంట్‌కు భారత్ చెక్ పెడుతుందా?




టీమిండియా.. టీ20 ప్రపంచ కప్‌ను వరుసగా రెండోసారి ముద్దాడేందుకు కేవలం ఒక్క అడుగే ఉంది. వాంఖడేలో ఇంగ్లండ్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో 7 పరుగుల తేడాతో విజయం సాధించి.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో భారత్ తుది పోరులో తలపడనుంది. అయితే.. ఇక్కడే ఓ సమస్య భారత అభిమానుల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. అదే అహ్మదాబాద్ పిచ్!2023 వన్డే ప్రపంచ కప్.. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా అద్భుత ప్రదర్శనలు చేసింది. లీగ్ స్టేజ్ ఫైనల్ వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండా అద్భుత ప్రదర్శనలు చేసింది. ఆస్ట్రేలియాతో ఫైనల్ మ్యాచ్.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియమే వేదిక. లీగ్ అంతా ఘనంగా ముగించిన భారత్‌కు గెలుపు లాంఛనమే అనుకున్నారంతా. కానీ సీన్ రివర్స్ అయింది. టీమిండియా ఆ పిచ్‌ను అంచనా వేయలేకపోయింది. బ్యాటర్లంతా విఫలమైన వేళ 240 పరుగులకు టీమిండియా కుప్పకూలింది. మరో వైపు బౌలింగ్‌లోనూ విఫలం. ఫలితం.. ట్రావిస్ హెడ్ అజేయ శతకంతో ఆసీస్‌కు వన్డే ప్రపంచ కప్ దక్కింది. ఆనాటి గాయాలు ఇంకా అభిమానులను వెంటాడుతునే ఉన్నాయి.ఈసారి టీ20 ప్రపంచ కప్‌లో అహ్మదాబాద్ పిచ్ మాత్రం పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నట్లు సమాచారం. పెద్ద స్కోర్లు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. గ్రూప్ దశలో ఈ స్టేడియంలో సౌతాఫ్రికా.. కెనడాపై 213 పరుగులు చేసి అత్యధిక స్కోర్ నమోదు చేసింది. అయితే టీమిండియా బ్యాటింగ్ పరంగా బలంగా కనిపిస్తోంది. బౌలింగ్‌లో తేలిపోతుంది. ఈ ఒక్క విషయంలో రాణిస్తే.. గెలుపు ఖాయమని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.ముఖ్యమైన అంశం ఏమిటంటే, టీ20 ప్రపంచ కప్ చరిత్రలో భారత్ ఇప్పటివరకు న్యూజిలాండ్‌పై గెలవలేదు. కాబట్టి ఈసారి అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ భారత్‌కు కేవలం టైటిల్ పోరే కాదు, గత చేదు జ్ఞాపకాలను చెరిపేసే అవకాశంగా మారింది. భారత్ విజయం సాధిస్తే? అహ్మదాబాద్ కూడా ఒక చారిత్రాత్మక క్షణానికి సాక్ష్యమవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. మరి టీమిండియా ఫైనల్‌లో విజయం సాధించి.. ఈ సెంటిమెంట్లకు చెక్ పెడుతుందా? అనేది చూడాల్సి ఉంది.

## ఫైనల్ కోసం తుది జట్టులో మార్పులు చేయనవసరం లేదు: రవి శాస్త్రి

టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా ఘనంగా ఫైనల్‌కు చేరుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే భారత్ ఫైనల్ చేరిందన్న ఆనందం ఓ వైపు ఉంటే.. ప్రస్తుతం అభిమానులను ఆందోళన పెడుతుంది మాత్రం స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఫామ్! టోర్నీ ఆరంభం నుంచే పరుగులు రాబట్టడానికి అతడు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ పొట్టి ప్రపంచ కప్ టోర్నీ మొత్తంలో 7 మ్యాచ్‌లు ఆడిన అభి.. కేవలం 89 పరుగులే చేశాడు. జింబాబ్వేపై హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ నేపథ్యంలో అభిషేక్ శర్మ ఫామ్‌పై టీమిండియా మాజీ కోచ్ రవి శాస్త్రి స్పందించాడు.'అభిషేక్ శర్మను తుది జట్టులో కొనసాగించాలి. ఫైనల్ కోసం జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం లేదు. అయితే 'నీ సామర్థ్యం మీద నువ్వు నమ్మకంతో ఉ



ండు. తిరిగి పుంజుకో. ధైర్యం కోల్పోవద్దు' అని అభిషేక్ శర్మకు చెప్పాలి. ఫైనల్‌లో అతడు రాణించే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌పై అతడికి మంచి రికార్డు ఉంది. 'మేమంతా నీ వెంటే ఉన్నాం అభి.. వెళ్లి ఆడు. ఫైనల్‌లో నువ్వు బాగా ఆడతావు!' అని రవి శాస్త్రి .. అభిషేక్ శర్మను ఉద్దేశించి అన్నాడు.'సంజు శాంసన్ వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచుల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి ఫామ్‌లోకి వచ్చాడు. తాను మరింత నిలకడగా ఆడాలన్న విషయాన్ని సంజు గుర్తించాడు. అతడు ప్రస్తుతం షాట్ సెలక్షన్ విషయంలో మరింత తెలివిగా వ్యవహరిస్తున్నాడు. తిరిగి సంజు పుంజుకున్నాడు.. కానీ అతడిలో ఏకాగ్రత లోపిస్తోంది. సంజు శాంసన్ మానసికంగా బలంగా ఉన్నాడు. టీమిండియాలోకి వచ్చినప్పటి నుంచి అతడి నైపుణ్యం మీద ఎవరికీ సందేహాలు లేవు. కానీ నిలకడ లేమితో నిరాశ పరుస్తూ వచ్చాడు. ఎట్టకేలకు దాని నుంచి బయటపడ్డాడు' అని రవి శాస్త్రి వెల్లడించాడు.

## అక్షర్ అద్భుతః.. బౌండరీ వద్ద కళ్లు చెదిరే క్యాచ్..




పొట్టి ప్రపంచకప్ కీలక మ్యాచ్‌లో భారత వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ మైదానంలో అద్భుతం చేశాడు. సెమీఫైనల్లో టామ్ బ్యాంటన్‌ను క్లీన్‌బౌల్డ్ చేసిన అక్షర్.. కళ్లు చెదిరే క్యాచ్‌తో బిగ్ వికెట్ అందించాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన 14వ ఓవర్ చివరి బంతికి విల్ జాక్స్(35) పెద్ద షాట్ ఆడగా.. పరుగెడుతూ వెళ్లిన అక్షర్ పటేల్ బంతిని అందుకున్నాడు. బ్యాలెన్స్ తప్పి బౌండరీ లైన్‌కు తాకుతున్నట్టు గమనించిన అతడు.. అప్రమత్తమై బంతిని శివం దూబే వైపు విసిరాడు. దూబే కూల్‌గా బంతిని అందుకోవడంతో డేంజరస్ జాక్స్ ఔటయ్యాడు. అంత.. భారత డగౌట్, స్టేడియంలోని అభిమానులు సంబురాల్లో మునిగిపోయారు.భారత్ నిర్దేశించిన 254 పరుగుల ఛేదనలో 95కే ఇంగ్లండ్ నాలుగు వికెట్లు పడ్డాయి. ఆ దశలోప్రత్యర్థిని టీమిండియా చిత్తు చేయడం ఖాయమనుకున్నారంతా. కానీ, జాకబ్ బెథెల్(105)కు తోడుగా.. విల్ జాక్స్(35) చెలరేగాడు. దాంతో.. ఇంగ్లండ్ లక్ష్యానికి చేరువ కాసాగింది. ఆ సమయంలో 14వ ఓవర్ వేసిన అర్ష్‌దీప్. మూడు వైడ్లతో ఆందోళన కలిగించాడు. కానీ, జాక్స్‌ను ఊరిస్తూ అతడు వేసిన చివరి బంతిని అక్షర్ పటేల్ బౌండరీ వద్ద మెకళ్లు చెదిరే విధంగా క్యాచ్ అందుకున్నాడు.బౌండరీని తాకేలోపే.. బంతిని దూబే చేతికి అందించి.. జాక్స్ వికెట్ తీయడంలో కీలమయ్యాడు. అతడు అప్పటివరకూ బెథెల్‌తో కలిసి బౌండరీల మోతతో ఇంగ్లండ్ స్కో బోర్డును ఉరికించిన జాక్స్ ఔటవ్వడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. చివరి ఓవర్లో 30 పరుగులు అవసరమవ్వగా.. తొలి బంతికే బెథెల్ రనౌట్ కావడంతో ఇంగ్లండ్ ఓటమి ఖాయమైంది. చివరి మూడు బంతుల్లో ఆర్చర్ సిక్సర్లు రాబట్టినా.. 7 పరుగులతో గెలుపొందిన సూర్యకుమార్ సేన ఫైనల్‌లో అడుగుపెట్టింది.

## ఔట్ అనుకుని సాక్షి సెలబ్రేషన్.. ధోని రియాక్షన్ ఇదే..

ఇంటర్నెట్ డెస్క్: ముంబైలోని వాంఖడే వేదికగా జరిగిన టీ20 వరల్డ్‌కప్ 2026 సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో ఓ సరదా ఘటన నెట్టింట వైరల్ అవుతోంది. మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు వచ్చిన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సతీమణి సాక్షి స్టాండ్స్‌లో కనిపించారు. ఇంగ్లండ్ బ్యాటింగ్ చేస్తుండగా.. బుమ్రా బౌలింగ్‌లో సామ్‌కరన్ ఓ షాట్ ఆడగా బంతి నేలను తాకి బుమ్రా చేతికి వచ్చింది. దీంతో బుమ్రా క్యాచ్ పట్టేశాడనుకున్న సాక్షి.. వెంటనే ఎగిరి గంతేయసాగింది. వెంటనే మిస్టర్ కూల్ ధోనీ.. అది ఔట్ కాదని చెబుతూ ప్రశాంతంగా ఉండమన్నట్టుగా సంకేతాలిచ్చాడు.ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో 18వ ఓవర్ సమయంలో ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో ఇంగ్లండ్ జట్టు భారత్ నిర్దేశించిన 254 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేధించే క్రమంలో అతి దగ్గరకు చేరుకుంది. ఈ క్రమంలో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వేసిన బంతిని ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్‌కరన్ షాట్ ఆడాడు. అప్పటికే నేలనుతాకి పైకి లేచిన బంతిని ఆపే క్రమంలో బుమ్రా క్యాచ్ పట్టాడు. దీంతో స్టాండ్స్‌లో కూర్చున్న సాక్షి.. ఆ క్షణంలో బుమ్రా క్యాచ్ పట్టేశాడని, వికెట్ పడిందని భావించి వెంటనే ఆనందంతో లేచి సెలబ్రేట్ చేయడం ప్రారంభించింది. సాక్షి ఇలా వికెట్ పడకముందే సెలబ్రేట్ చేయడం చూసిన ధోనీ.. 'వికెట్ పడలేదు.. కాస్త ఆగు'



అన్నట్టుగా సంకేతమిచ్చాడు. ధోనీ ఇచ్చిన ఆ సైలెంట్ రియాక్షన్ అక్కడున్న వారందరినీ నవ్వించింది. కామెంటేటర్లు కూడా ఈ సరదా ఘటన చూసి తెగ నవ్వేసుకున్నారు.ఈ మ్యాచ్‌కు హాజరై సమీపంలోనే కూర్చున్న భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, అతడి భార్య రితికాతో పాటు అక్కడ ఉన్నవారు కూడా ఈ సంఘటనను చూసి నవ్వుకున్నారు. ఈ సరదా క్షణాలకు సంబంధించిన వీడియో బయటకు రాగా.. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. సాక్షి చేసుకున్న సెలబ్రేషన్ వీడియో వ్యూవర్స్‌లోనూ నవ్వులు పూయిస్తోంది.ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026 భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన సెమీస్‌లో టీమ్‌ఇండియా విజయం సాధించి తుదిపోరుకు చేరింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ కీలక పోరును చూసేందుకు క్రికెట్ ప్రముఖులు, సినీ తారలు స్టేడియానికి తరలివచ్చారు. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, భార్య సాక్షితో కలిసి స్టేడియానికి రావడం అభిమానులను ఆకట్టుకుంది.

## అతడితో ప్రాక్టీస్ చేయించకండి.. నేనైతే అలా చేస్తా: ఇర్ఫాన్ పఠాన్

ముంబై: వాంఖడే స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది.. అయితే ఈ మ్యాచ్‌లో భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తేలిపోయాడు. 4 ఓవర్ల ఒక వికెట్ మాత్రమే తీసి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ నేపథ్యంలో టీం ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ పలు సూచనలు చేశాడు. వరుణ్‌లో ఆత్మ విశ్వాసం లోపించిందని.. అతడికి ప్రాక్టీస్ సెషన్ అవసరం లేకుండా నేరుగా ఫైనల్స్‌లో ఆడించాలని పఠాన్ పేర్కొన్నాడు. ఎలక్ట్రానిక్ పేపర్ ఆరోగ్య ఉత్పత్తులు ఎడిటోరియల్ విశ్లేషణ "భారత్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో తలపడాల్సి ఉ



ంది. టీం ఇండియా తన ప్రణాళికలను జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలి. వరుణ్ చక్రవర్తిని తిరిగి సరైన మానసిక స్థితిలోకి (ఫ్రేమ్ ఆఫ్ మైండ్) తీసుకురావాలి. ప్రస్తుతం అతడిలో ఆత్మవిశ్వాసం కాస్త సన్నగిల్లినట్లు కనిపిస్తోంది. నేను భారత శిబిరంలో ఉంటే వరుణ్ చక్రవర్తిని రెండు రోజులు అన్నింటికీ దూరంగా ఉంచుతా. ఎక్కువ మంది అతడితో మాట్లాడే అవకాశం ఇవ్వను. అతడిని ఫ్రెష్ మైండ్, పాజిట్ ఎనర్జితో మైదానంలో అడుగుపెట్టేలా చూస్తా. ఒక రోజు ప్రాక్టీస్ చేయకపోతే.. నష్టమేమీ లేదు" అని పఠాన్ పేర్కొన్నాడు.

## ఆసీస్‌తో ఏకైక టెస్టు: భారత్ 198 పరుగులకు ఆలౌట్



పెర్త్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మహిళా జట్లు ఏకైక టెస్టు మ్యాచులో తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 62.4 ఓవర్లలో 198 పరుగులకు కుప్పకూలింది. స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్(52) హాఫ్ సెంచరీ చేసింది. జెమీమా మినహా ఇతర బ్యాటర్లు ఎవ్వరూ ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయారు. ఆసీస్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్ 4 వికెట్లతో చెలరేగింది.భారత బ్యాటర్లలో షఫాలీ వర్మ(35), టెస్టులో తొలి మ్యాచ్ ఆడుతున్న కాష్వీ గౌతమ్(34) పర్వాలేదనిపించారు. స్మృతి మంధాన(4), ప్రతీకా రావల్(18), హర్మన్ ప్రీత్ కౌర్(19), దీప్తి శర్మ(7), రిచా ఘోష్(11), స్నేహ్ రాణా(5), సయాలీ సత్ఘరే(7) వరుసగా పెవిలియన్ బాట పట్టారు. ఆసీస్ బౌలర్లలో సదర్లాండ్ 4, హామిల్టన్ 3, బ్రౌన్ 2, ఆష్లీ గార్డ్‌నర్ 1 వికెట్ పడగొట్టారు.






# ఉగాదికి ఉస్తాద్ ఊచకోత

## 19ననే వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్

'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు.

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.







# ఫాంటసీ టచ్‌తో వృషకర్మ..గ్లింప్స్ విడుదల




'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హారర్ అంశాలకు తోడు సామాజిక సందేశం కూడా ఉండేలా దర్శకుడు కథను తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి పాత్ర కూడా కథలో ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, మ్యూజిక్ అన్నీ కలిసి ఈ సినిమాను ఒక కొత్త అనుభూతిగా మార్చేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్లింప్స్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. చాలా మంది అభిమానులు ఈసారి నాగ చైతన్య ఖచ్చితంగా ఒక బిగ్ హిట్ అందుకుంటాడు అని కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల విభిన్న కథలతో ముందుకు వస్తున్న




నాగ చైతన్య, 'వృషకర్మ'తో మరో కొత్త ప్రయోగం చేయబోతున్నాడని చెప్పొచ్చు. మొత్తానికి, భయానక వాతావరణం, థ్రిల్లింగ్ అంశాలు, ఫాంటసీ టచ్‌తో 'వృషకర్మ' ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌తోనే ఈ సినిమా మీద అంచనాలు భారీగా పెరిగాయి. ఇక పూర్తి కథ ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.

# తమిళ అమ్మాయి కొరియా టూర్..

## మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల






మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ప్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ప్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాలఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.

# ఎట్టకేలకు ఓటిటిలోకి ..భర్తమహాశయులకు విజ్ఞప్తి

మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు






తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్‌కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**